

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 10 | మే | 2025 | పేజీలు : 19


## శ్రీ భద్రకాళి అమ్మ వారికి శరభ వాహన సేవ



## భారత సైన్యానికి మద్దతుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆలయాలలో ప్రత్యేక పూజలు





సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, మే 09, మేజర్ న్యూస్: ఆపరేషన్ సింధూర్ లో ధైర్యంగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా యుద్ధంలో పాకిస్థాన్ పై ఇండియా విజయం సా ధించా లని, భారత్ విజయం కోసం శుక్రవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ పిలుపు మేరకు ఆలయాలలో అభిషేకాలు,అర్చనలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాకిస్థాన్‌పై జరుగుతున్న యుద్ధంలో భారతదేశం విజయం సాధించాలని ఉమ్మడి జిల్లా ప్రజలు తమ ఇష్ట దైవాలను ప్రార్థిస్తూ మిగతా 2లో..

### శ్రీ సోమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని అభిషేకాలు, అర్చనలు

వనదేవతలకు పసుపు, కుంకుమ, చిరె, సారె, పూలు, పండ్లు సమర్పించి వనదేవతలకు పూజలు

భారత్ విజయం కోసం కొత్తకొండ లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

## జాతీయ రహదారి నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన

హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి జిల్లాల పరిధిలో ని జాతీయ రహదారి నిర్మాణ పనుల పై సమీక్ష




2 లో

8 లో



## ఈ నెల 14న రామప్ప కు పర్యాటకుల అనుమతి లేదు

మిస్ వరల్డ్ పోటీ మహిళలకు ప్రతి ఒక్కరు సహకరించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

## నేటి నుండి కాళేశ్వరం లోనే ఉండాలి


అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

సరస్వతి పుష్కరాల అభివృద్ధి పనుల పరిశీలన అధికారులతో సమీక్ష



2 లో

# భారత సైన్యానికి మద్దతుగా ...

# ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆలయాలలో ప్రత్యేక పూజలు

మొదటి పేజీ తరువాయి..

పూజలు చేశారు. భారత రక్షణ దళం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో భాగంగా ధైర్యంగా పో రాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా హనుమకొం డ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొం డలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అదేవిధంగా యుద్ధంలో పాకిస్థాన్ పై ఇండియా విజయం సాధించాలని సైనికలు అం దరూ ఆరోగ్యంగా ఉండాలని జనగామ జిల్లా పాలకుర్తి మం డల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మి నరిసింహా స్వామి దేవస్థానంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆపరేషన్ సింధూర్ విజయం తం కావాలని స్వామి వారికి పంచామృత , సుగంధ ద్రవ్యామాలతో ఆల య ఈఓ సల్వాది మోహన్ బాబు, పాలకుర్తి సిఐ గట్ల మహేందర్ రెడ్డి, అర్చకులు , సిబ్బంది తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదే విధంగా మేడారం సమ్మక్క, సారలమ్మ పూజ రుల సంఘం అధ్య క్షులు జగ్గారావు ఆధ్వర్యంలో వనదేవతలకు పసుపు, కుంకుమ, సిరె, సారె , పూలు, పండ్లు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ పాకిస్థాన్ పై విజయం సాధిం చాలని భారత సైనికులకు మరింత బలాన్ని చేకూర్చాలని ఆకాంక్షిం చారు.

అదేవిధంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ఆపరేషన్ సింధూర్ లో ధైర్యంగా పోరాడుతున్న భారత సై న్యానికి మద్దతుగా స్వామి వారికి



ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులు భారత త్రివిధ దళాలలకు మద్దతుగా శ్రీ స్వామి వారికి భజనలు, పాటలు పాడి వారికి సై న్యం మీద ఉన్న ప్రేమను వ్యక్తం చేశారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డి పల్లి గ్రామంలో హనుమాన్ భక్తులు, గ్రామస్తులు గ్రామంలోని అభయాంజనేయ స్వామి దేవాల యంలో భారత సైన్యానికి మద్దతుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆపరేషన్ సింధూర్ లో పోరాడుతున్న భారత సైన్యానికి ఎలాంటి హాని జరగకుండా చూడటం తో పాటు శత్రు సైన్యం నశించే



విధంగా చూడాలని అంజనేయస్వామిని వేడుకున్నట్లు ఆలయ అర్చకులు కోలనుపాక సదాశి వుడు ,హనుమాన్ భక్తులు తెలిపారు. అదేవిధంగా చిట్యాల మండల కేంద్రంలోని కౌసర్ ఏ మసీదులో ముస్లీం లందరూ పాల్గొని పాకిస్థాన్ డౌన్ డౌన్ భారత్ మాతాకి జై అనే నినాదాలతో హోరెత్తించారు.







## శ్రీ భద్రకాళి అమ్మ వారికి శరభ వాహన సేవ

హనుమకొండ , మే 09, మేజర్ న్యూస్ సూర్య: శ్రీ భద్రకాళి అమ్మ వారికి శుక్రవారం శరభ వాహన సేవ సాయంకాలం పుష్పరథ సేవ పై అమ్మ వారిని ఊరేగించారు. శ్రీ భద్రకాళి దేవస్థానం లో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు శుక్రవారం నాటికి పదవ రోజుకు చేరుకున్నాయి.



# నేటి నుండి కాళేశ్వరం లోనే ఉండాలి

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/ కాళేశ్వరం మే 09 మేజర్ న్యూస్:శనివారం నుండి అధికారులు కాళేశ్వరంలో మకాం వేసి, అన్ని ఏర్పాట్లను సమీక్షించి పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. శుక్రవారం కాళేశ్వరం దేవస్థానం ఈఓ కార్యాలయంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని విభాగాలు అధికారులు సమన్వయంతో పనిచే యాలని సూచించారు. ఆరోగ్య శిభిరాల ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్ర మాలకు అవసరమైన స్టేజి, మైక్ ఇతర ఏర్పాట్లు, పారిశుద్ధ్య చర్యలు, సిబ్బందికి ఆహార ఏర్పాట్లపై పర్యవేక్షణకు విధులు కేటాయించిన అధికారు లు పటిష్ట పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు.అత్యవసర వైద్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. ఈఓ కార్యాలయంలో వైద్య సిబ్బందితో వైద్య సేవలు నిర్వహణపై సమావేశం నిర్వహించారు. మూడు షిప్టు ల్లో విధులు నిర్వహించాలని ఆదేశించారు. అత్యవసర మందు లు, ఓఆర్ఎస్ పాకెట్స్ అందుబాటులో ఉండాలని తెలిపారు. అత్యవసర సేవలకు మహాదేవపూర్ లో 30 బెడ్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు.





అంబులెన్స్, 108 సేవలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అనంతరం వివిఐపి ఘాట్ గోదావరిలో నీటిమట్టం, టెంట్ సిటిని పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. టెంట్ సిటీ వద్ద వర్షం వచ్చినా బురద కాకుండా భక్తులకు ఇబ్బంది లేకుండా గ్రావెల్ వేయాలని పీఆర్ ఇంజినీరింగ్ అధి కారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, వైద్య ఆరోగ్య శాకాధికారి డా మధుసూదన్, డిపిఓ వీర భద్రయ్య, ఆర్ అండ్ బి, పీఆర్ ఇంజినీరింగ్, దేవాదా యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాలాల పూడికతీత పనులు వేగవంతంగా పూర్తి చేయండి

### మేయర్ గుండు సుధారాణి

### బొందివాగు, భద్రకాళి నాలాల్లో డీ-సిల్టింగ్ ప్రక్రియ క్షేత్ర స్థాయిలో మేయర్ పరిశీలన

హనుమకొండ, మే 09, మేజర్ న్యూస్ సూర్య: నాలాల పూడికతీత పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా పరిధిలోని బొందివాగు, మ్యూజికల్ గార్డెన్స్ వద్ద భద్రకాళి నాలా లో కొనసాగుతున్న పూడికతీత ప్రక్రియను మేయర్ క్షేత్ర స్థాయి లో పరిశీలించారు.ఈ సందర్భం గా మేయర్ గ్రేటర్ వరంగల్ నగరం ముంపు నివారణలో భాగంగా నగరంలోని భద్రకాళి, బొందివాగు, నయింనగర్, దర్గా కాజిపేట, శాకరాశికుంట, చిన్నవడ్డేపల్లి, శివనగర్, వరంగల్ 12 మోరీల నుండి అలంకార్ బ్రిడ్జి వరకు నాలల పూడికతీత, నంది హిల్స్ నుండి జూ పార్క్ వరకు గల నాల, తిరుమల జంక్షన్ నుండి ప్రెసిడెంట్ స్కూల్ వరకు, అమరావతి బ్రిడ్జి నుండి ప్రెసిడెంట్ స్కూల్ వరకు కచ్చనాల పూడికతీత, ప్రెసిడెంట్ స్కూల్ నుండి నయీమ్ నగర్ బ్రిడ్జి వరకు, ఎస్టీ హాస్టల్ నుండి పోస్టల్ కాలనీ మస్జిద్ వరకు, వడ్డేపల్లి ప్రశాంత్ నగర్ నుండి చైతన్యపురి ప్రధాన రోడ్డు వరకు, దర్గా రైల్వే గేట్ నుండి సేంట్ గ్యాబ్రియల్ స్కూల్



వరకు గల నాలాలు, కచ్చనాల బాక్స్ డ్రైయిన్స్, నాలలతో పాటు అంతర్గత నాలల పూడికతీత సుమారు కోటి రూపాయల వ్యయంతో చేపడుతున్న దృష్ట్యా వర్షాకాలం ప్రారంభానికి ముందే ఆయా పనులు పూర్తి స్థాయిలో జరగాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాస్. ఏఈలు ముజమ్మిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## భారత సైన్యానికి మద్దతుగా కోటంచ ఆలయంలో ప్రత్యేక పూజలు

రేగొండ, మే 09, మేజర్ న్యూస్ (సూర్య) : ఆపరేషన్ సింధూర్ లో ధైర్యంగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా కోటంచ ఆలయంలో శుక్రవారం ప్రధాన అర్చకులు బుచ్చమాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉదయం 10గంటలకు కొడవటంచ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ భిక్షపతి తెలిపారు. పహాల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ ముష్కరులపై భారత త్రివిధ దళాలు విజయవంతంగా ముందుకు సాగాలని, భారత సైన్యానికి ఎలాంటి ఆటంకాలు జరగకుండా ఆపరేషన్ సింధూర్ లో విజయకేతనం ఎగుర వేయాలని, దేశ ప్రజలు, సైనికులు క్షేమంగా ఉండాలని ఆలయ అర్చకులతో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంకు వచ్చిన భక్తులు భారత త్రివిధ దళాలలకు మద్దతుగా శ్రీ స్వామి వారికి భజనలు,పాటలు పాడి వారికి సైన్యం మీద ఉన్న ప్రేమను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముల్కనూరి బిక్షపతి, అర్చకులు, ధర్మకర్తలు బండి మల్లయ్య, మల్లెబోయిన శ్రీధర్, మూల ఓంకార్, మల్లయ్య, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోట గుళ్ళు గోశాల గోమాతలకు దానా బస్తాల వితరణ



గణపురం రూరల్ 09 మేజర్ న్యూస్ సూర్య :కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల గోశాల గోమాతలకు రేగొండ మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన మాడుగుల భాగ్యలక్ష్మి తిరుపతి రెడ్డి దంపతులు శుక్రవారం దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి తిరుపతి రెడ్డి దంపతులు స్వామివారికి అభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## ఆర్ఓ వాటర్ ప్లాంట్ మంజూరు పట్ల హర్షం

### మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు తాడిచెర్ల ప్రజల కృతజ్ఞతలు

మల్హర్, మే 09 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని టిజి జెన్కో ఓసిపి బ్లాక్ 1 లోని మైనింగ్ ప్రభావిత నిర్వాసిత గ్రామమైన మల్హర్రావు మండల కేంద్రమైన తాడిచెర్ల లో జెన్కో సియస్ఆర్ నిధులతో ఆర్ఓ వాటర్ ప్లాంట్, బస్ స్టాండ్ కావాలని కాపురం - తాడిచెర్ల భూ నిర్వాసితుల కమిటీ ఆధ్వర్యంలో 2023 మార్చి లో మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు విన్నవించగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చొరవతో ప్రజలకు శుద్ధ త్రాగునీరు అందించేందుకు జిల్లా కలెక్టర్ అడ్మినిస్ట్రేషన్ సంక్షన్ ఇచ్చినట్లు భూ నిర్వాసితులు కమిటీ అధ్యక్షులు భూపాలపల్లి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దండు రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడిచెర్ల గ్రామానికి ఆర్ఓ వాటర్ ప్లాంట్ మంజూరు ఇప్పించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు తాడిచెర్ల ప్రజల పక్షాన దండు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## రైతుల నిర్లక్ష్యమా....విద్యుత్ అధికారుల అజాగ్రత్త

### కారణం ఏదైనా కొనసాగుతున్న పశువుల మరణాలు

నెల్లికుదురుమే 9 మేజర్ న్యూస్(సూర్య): మండలంలోని రత్తి రామ్ తండా శివారు హనుమంతు తండాలో విద్యుత్ షాక్ తగిలి దుక్కిటెద్దు మరణించిన సంఘటనశుక్రవారం చోటు చేసుకుంది.హనుమంతుతండా కు చెం దిన గుగులోతు దామఅనే రైతుకు చెందినదు క్కిటేద్దు మేత మేస్తూవిద్యుత్ తీగ తగిలిఅక్క డికక్కడే మృతి చెందింది,ఎద్దు సుమారు90 వేల విలువ చేస్తుం దనివ్యవసాయంలో తోడుగా ఉండే ఎద్దుమృతి చెందడంతోరైతు కుటుంబం కన్నీరు మున్నిరయ్యారు. రానున్నదివర్షాకాలం వస్తున్నందున రైతులు పశువుల పట్ల అప్రమ



త్తంగా ఉండాలనివిద్యుత్ తీగల వైపు మేత కువె ళ్లకుండా చూసుకోవాలి. విద్యుత్ అధి కారులు పశువుల ప్రాణాల నుపరిగణలోకి తీసు కొని ట్రాన్స్ఫార్మర్ల చు ట్టూజాలి లను ఏర్పాటు చేయాలని పశువు లువిద్యుత్ తీగల చుట్టూ పచ్చికలను వేయడానికి వస్తున్నందున అధికా రులు పశువులకు తీగలుతగలకుండా చర్యలు చేపట్టాలి. రైతు లు అధికారులు ఎవరికి వారుఏమి పట్టన ట్టు వ్యవహరిస్తే మూగజీవాల ప్రాణా లుచూస్తుండగానే పోతా యి. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాల ని, పశువుల మరణాలు పునరావృతం కాకుండా చూసు కోవాలని ఆశిద్దాం.బాధిత రైతుతన ఆవేదన వ్యక్తపరుస్తూ ప్రభుత్వం స్పందిం చి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



## సైనికులకు ధైర్యాన్ని ప్రసాదించాలని వనదేవతలకు పూజలు

తాడ్వాయి మే09మేజర్ న్యూస్ సూర్య : భారత సైనికులకు ధైర్యాన్ని ప్రసాదించాలని వనదేవతలకు దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సమ్మక్క సారలమ్మ పూజరుల సంఘం అధ్యక్షులు జగ్గారావు ఆధ్వర్యంలో శుక్రవారం వనదేవతలకు పసుపు, కుంకుమ, సీరె, సారె ,పూలు పండ్లు సమర్పించి మొక్కలు చెల్లించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ పాకిస్థాన్ పై విజయం సాధించాలని భారత సైనికులకు మరింత బలాన్ని చేకూ ర్చాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పూజారులు వసంతరావు, దేవదాయశాఖ అధికారులు సూపర్డెంట్ క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక సార్లు రక్తదానం చేసిన కానిస్టేబుల్ లను అభినందించిన సీపీ



హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 09, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కన్నె రాజు అలియాస్ స్విమ్మర్ రాజు, కెయుసి కానిస్టేబుల్ రవీందర్ ల ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శుక్రవారం అభినందించారు. వరల్ రెడ్ క్రాస్ దినోత్సవం పురస్కరించుకొని సుబేదారిలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లో ఏర్పాటు చేసిన రక్త దాన కార్యక్రమంలో కానిస్టేబుల్ కన్నెరాజు 37వ సారి స్వచ్ఛందంగా రక్తదానం చేయగా, కానిస్టేబుల్ రవీందర్ 18 సార్లు రక్త దానం చేసినట్లుగా రెడ్ క్రాస్ సంస్థ కార్యవర్గ ప్రతినిధులు ముఖ్య అతిధి వరంగల్ పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుక రావడంతో కన్నె రాజు, రవీందర్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించడంతో పాటు ఇరువురు కానిస్టేబుళ్లకు సర్టిఫికెట్లను అందజేశారు. రాజు, రవీందర్ లను స్ఫూర్తిగా తీసుకుని స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని. ముఖ్యంగా ఏప్రిల్, మే మాసల్లో రక్త నిధుల్లో రక్తం కొరత ఏర్పడుతుందని కావున కొరతను ఆదిగమించేందుకు యువత రక్త దానం చేసేందుకు ముందుకు రావాలని సీపీ పిలుపునిచ్చారు

# రాజకీయాలకతీతంగా ఆలయాన్ని అభివృద్ధి చేయాలి

## మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్),మే09, మేజర్ న్యూస్(సూర్య): రాజకీయాలకతీతంగా శ్రీలక్ష్మీనర్సింహ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని మాజీ ఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.శుక్రవారం జనగామ జిల్లా చిల్పూర్ మండలం చిన్న పెండ్యాల గ్రామంలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్, నలుగురు డైరెక్టర్లతో ఎండోమెంట్ అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన నూతన ధర్మకర్తల మండలి సభ్యులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నపెండ్యాల గ్రామంలోని శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవస్థానానికి 206ఎకరాల భూమి ఉండి కూడా ఆశించిన స్థాయిలో అభివృద్ధి కాలేదని అన్నారు. 06ఎకరాల లక్ష్మి నరసింహ స్వామి వారి భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత నూతన ధర్మకర్తల మండలి సభ్యులదేనని స్పష్టం చేశారు. భూ అక్రమణకు పాల్పడాలని చూస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అందుకు తన నుండి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. 206 ఎకరాలలో ఎంత భూమి సాగుకు అనుకూలంగా ఉంది తెలుసుకోవడానికి వెంటనే పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి మొత్తం 206 ఎకరాలకు హద్దులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎంత మంది రైతులు దేవస్థాన భూమి కౌలు చేస్తున్నారు, ప్రతీ సంవత్సరం కౌలు చెల్లిస్తున్నారా అనే దానిపై ధర్మకర్తల మండలి సభ్యులు, ఎండోమెంట్ అధికారులు పూర్తి సమాచారం సేకరించాలని అన్నారు. రైతులు కౌలు చెల్లించకపోతే వారి కౌలును రద్దు చేసే విధంగా తీర్మానం చేయాలని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కౌలును పెంచేందుకు కౌలు రైతులతో సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఆలయం గ్రామానికి దూరంగా ఉన్నందున ప్రధాన రహదారి నుండి ఆలయం వరకు రోడ్డు నిర్మాణంతో లైటింగ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఆలయం దేవస్థానం వద్ద భక్తులు కూర్చునే విధంగా 10లక్షలతో మండపం నిర్మాణం చేపడుతానని పేర్కొన్నారు. దేవస్థానం వద్ద భక్తులకు అవసరమైన మౌలిక వసతులను వెంటనే ఏర్పాటు చేయాలని ఆలయ అధికారులకు, ధర్మకర్తల మండలి సభ్యులకు సూచించారు. గ్రామస్తులందరూ రాజకీయాలకు అతీతంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థాన అభివృద్ధికి సహకరించాలని కోరారు. చిన్నపెండ్యాల గ్రామం వద్ద జాతీయ రహదారిపై సెంట్రల్ లైటింగ్, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ మంజూరు అయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయాని తెలిపారు. అలాగే జాతీయ రహదారి నుండి నాలుగు లైన్ల రహదారితో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు దానికి సైతం త్వరలోనే మంజూరు వస్తుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ గా రామడుగు బుచ్చికొమురయ్య, ధర్మకర్తమండలి సభ్యులుగా తాళ్లపల్లి శివకుమార్ గౌడ్ ,తిరుపతి నాయక్, భీమగోని అనిత,యాకరాజు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు గడ్డమీది సురేష్ కుమార్, మాజీ సర్పంచ్ మామిడాల లింగారెడ్డి,తాళ్లపల్లి సమ్మయ్య,రాజ మహేందర్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు,స్టేషన్ ఘనపూర్ మాజీ ఎంపీటీసీ గన్ను నర్సింహులు, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఇనుగాల వెంకటేశ్వరరెడ్డి, ఎండోమెంట్ ఏఈఓ వెంకటలక్ష్మి,నాయకులు తాళ్లపల్లి రాజ్ కుమార్ గౌడ్ ,తాళ్లపల్లి సంపత్ గౌడ్,యాదవ్ రెడ్డి,భూక్య రమేష్ నాయక్, అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






## మృతుడి కుటుంబానికి పరామర్శ ఆర్థిక సాయం



టేకుమట్ల మే 09 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రామకృష్ణాపూర్( వి ) గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నాంపెల్లి వీరేశం అన్న కుమారుడు నాంపెల్లి మహేష్ ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస ఆధ్వర్యంలో మృతుడి కుటుంబాన్ని సందర్శించి, మృతుడి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని పరామర్శించి మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మాదం కొమురయ్య, ప్రధాన కార్యదర్శిలు బండి రవి, పొన్నం సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్ట మధు హయాంలోనే మండల అభివృద్ధి

### బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ విజయ నాగేశ్వరరావు

### కిషన్‌రావుపెల్లి రోడ్డు నిర్మాణం కు మంత్రి కుంటి సాకులు

### రోడ్డు నిర్మాణం చేసి చిత్తశుద్ధి చాటుకోవాలి



మల్హర్, మే 09 మేజర్ న్యూస్ సూర్య : మంథని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ మంథిని నియోజకవర్గ ఇంచార్జీ పుట్ట మధుకర్ హయాంలోనే మల్హరావు మండలంలో అభివృద్ధి జరిగిందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు,పెద్దతూండ్ల మాజీ సర్పంచ్ ఇనగంటి విజయ నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దతూండ్ల లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎమ్మెల్యే గా ఉన్న ఐదేళ్ల హయాంలో చేసిన అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కనపడడం లేదా అని ప్రశ్నించారు. మా నాయకుడు పుట్ట మధు మారుమూల గ్రామాల్లో రవాణా సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో తాడిచెర్ల నుండి కిషన్రావుపెల్లి అటవీ మార్గం ద్వారా రహదారి నిర్మాణం కోసం ఖమ్మంపల్లి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి కిషన్రావుపెల్లి గ్రామం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టిన పనులు కాంగ్రెస్ నాయకులకు కనపడకపోవడం కల్లుండి చూడలేని చందంగా ఉందని విమర్శించారు. దుద్దిళ్ళ శ్రీధర్ బాబు రాష్ట్ర మంత్రిగా ఉండి ధరణి వల్లే ఫారెస్టు అనుమతులు రావడం ఆలస్యం అవుతుందని కుంటి సాకులు చెబుతూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ప్రజల రవాణా సౌకర్యం కల్పించాలని మా నాయకుడు పుట్ట మధు మాట్లాడుతే కాంగ్రెస్ నాయకులు గగ్గోలు పెడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే కిషన్రావుపెల్లి అటవీ మార్గంలో రహదారి నిర్మాణం పూర్తి చేసేందుకు చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గాదం సుధాకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జక్కుల లక్ష్మయ్య, బండారి సమ్మయ్య, తోట బాపు, బండారి శ్రీనివాస్, సంపత్, రాజు, రఘువరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి




హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 09, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి జిల్లాల పరిధి గుండా వెళ్తున్న 163జి గ్రీన్ కారిడార్ జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ ను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి జిల్లాల పరిధిలో జాతీయ రహదారి 163జి, పురోగతి పై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, సీజీఎం ఆర్వో శివశంకర్, వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యా రాణి లతో కలిసి జాతీయ రహదారులు, రెవెన్యూ, ఆర్ అండ్ బీ శాఖల అధికారులతో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ లో మంచిర్యాల నుండి భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్ జిల్లాల మీదుగా ఖమ్మం నుండి విజయవాడ, నాగపూర్ వరకు నిర్మించే 163జి గ్రీన్ ఫీల్ ఎకానమిక్ కారిడార్ లో భాగంగా హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి జిల్లాల పరిధిలో ఇప్పటి వరకు చేపట్టిన భూసేకరణ ప్రక్రియ, రైతులకు





పరిహారం చెల్లింపులు, తదితర అంశాలపై జాతీయ రహదారుల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన మాట్లాడుతూ రెండో దశ ప్రాజెక్ట్ లో భాగంగా హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి పరిధిలో జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ ను త్వరగా పూర్తి చేయాలన్నారు. భూసేకరణ కింద భూములు ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లించాలన్నారు. రెవెన్యూ, జాతీయ రహదారుల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. సరస్వతి పుష్కరాల తరువాత భూసేకరణ పనులను మరింత వేగవంతం చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. భూసేకరణ పెండింగ్ లో ఉన్న ప్రాంతాల రైతులతో ఆర్బిట్రేషన్ నిర్వహించి పరిహారం చెల్లింపునకు చర్యలు చేపట్టాలన్నారు. భూసేకరణలో భాగంగా రైతులతో అధికారులు మాట్లాడి పరిహారం చెల్లించాలన్నారు. సమావేశంలో జాతీయ రహదారుల శాఖ వరంగల్, ఖమ్మం ప్రాజెక్టు డైరెక్టర్లు దుర్గాప్రసాద్, దివ్య, ఆర్ అండ్ బీ ఎస్ ఈ నాగేంద్ర రావు, ఈఈ సురేష్ బాబు, ఆర్డీవోలు ఎన్. రవి, ఉమారాణి, సత్యపాల్ రెడ్డి రాథోడ్ రమేష్, నారాయణ, తహసీల్దార్లు, జాతీయ రహదారుల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం తరలింపులో లారీల కొరతపై జిల్లా కలెక్టర్‌కు ఎమ్మెల్యే వినతి

### పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి



తొర్రూర్ మే 9 మేజర్ న్యూస్ (సూర్య) : రైతుల ధాన్యం కొనుగోలు తరలింపులో లారీల కొరత మూలంగా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్కు శుక్రవారం చరవాణి ద్వారా పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అనంతరం, ధాన్యం కొనుగోలు సీజన్ నేపథ్యంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించారు. ప్రత్యేకించి తొర్రూరు మండలం పెద్దవంగర మండలాల్లో కొనుగోలు కేంద్రాల్లో లారీలు తక్కువగా ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద గంటల తరబడి వేచి చూస్తున్నారని. సరైన సంఖ్యలో లారీలు లేకపోవడం వల్ల ధాన్యం రవాణా నిలిచిపోతుందని. ఇది రైతులపై భారం మోపే పరిస్థితి సృష్టిస్తోంది, అని కలెక్టర్ వివరంగా తెలియజేయడం జరిగిందన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సంఖ్యలో లారీలు వెంటనే సమకూర్చాలని, ఈ అంశాన్ని అత్యవసరంగా పరిగణనలోకి తీసుకోవాలని వారు జిల్లా కలెక్టర్ను కోరారు. ధాన్యం తడిసిపోకుండా, కేంద్రాల్లో నిల్వ చేసే ఏర్పాట్లు కూడా మెరుగుపరచాలని సూచించారు.. కలెక్టర్ ఎమ్మెల్యే సూచనలను సానుకూలంగా స్వీకరించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి



రాయపర్తి,మే 9(మేజర్ న్యూస్ సూర్య): పశుపోషకులు పశువులకు గాలి కుంటు నివారణ టీకాలు వేయించాలని వెటర్నరీ బయోలాజికల్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ విజయ ప్రవీణ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎఫ్ ఎం డి ముఫ్త్ యోజన పథకంలో భాగంగా పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల నోరు,గిట్టల మధ్య పుండ్లు,జ్వరం గాలి కుంటు వ్యాధి లక్షణాలు గా ఉంటాయి అన్నారు. ఈ వ్యాధి సోకిన పశువులలో పాల ఉత్పత్తి తగ్గుతుందని అన్నారు. అందుకే వ్యాధి సోకిన తరువాత వైద్యం చేయించడం కంటే ముందుగానే పశువులకు నివారణ టీకాలు వేయించాలని సూచించారు.2030 వరకు గాలికుంటు వ్యాధిని సమూలంగా నివారించడానికి ప్రతి ఆరు మాసములకు ఒకసారి ఉచితంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని, పశిపోశకులు ఈ అవకాశాన్ని ఉపయోగంచుకావాలని అన్నారు. పశువులకు ఏమైనా ఆరోగ్య సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే పశువైద్యాధికారుల ను సంప్రదించి వారి సూచనలు సలహాలను పాటించాలన్నారు వైద్య సేవలు పొందాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ డైరెక్టర్ ఎం బాలకృష్ణ, ఏడి నాగమణి,మండల పశువైద్యాధికారిని డాక్టర్ వి శృతి, పశు వైద్య సిబ్బంది మక్బుల్, వెంకటయ్య, సుమన్ జిత్ర , గణేష్, కపిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల క్షేత్ర స్థాయి పరిశీలనలో వేగం పెంచండి



### బల్దియా కమీషనర్ డా. అశ్విని తానాజీ వాకడే

### రేషన్ కార్డ్ ల సర్వే ఇందిరమ్మ ఇళ్లు రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తుల పురోగతిపై సమీక్ష

వరంగల్, మే 09, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పథకాల క్షేత్ర స్థాయి పరిశీలనలో వేగం పెంచాలని బల్దియా కమీషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం డిప్యూటీ కమిషనర్ లతో రేషన్ కార్డ్ విచారణల ఇందిరమ్మ ఇళ్లు రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తుల పురోగతిపై సమీక్ష నిర్వహించి సమర్థవంతం నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక లో భాగం గా క్షేత్ర స్థాయి లో పరిశీలనలు చేసి ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను కలెక్టర్ల లాగిన్ లోకి పంపించాలని కొత్త గా దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డు ల సర్వే మొదలు పెట్టాలని రాజీవ్ యువ వికాసం కు వచ్చిన దరఖాస్తులను స్క్రీనింగ్ చేసి. సిబిల్ స్కోర్ కోసం బ్యాంకులకు పంపించాలని కమిషనర్ అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి రవీందర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు



## ఏలీయా కుటుంబాన్ని పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి

గీసుగొండ మే 09 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని వంచనగిరి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఇల్లందుల ఏలీయా కొద్ది రోజులక్రితం మృతిచెందగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా ఏలీయా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.మృతుడి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ఐ చర్చ్ భాగిర్తిపేటలో బైబిల్ క్విజ్, యవనస్తుల కూడిక నిర్వహణ



రేగొండ, మే 09, మేజర్ న్యూస్ (సూర్య) : సిఎస్ఐ సెయింట్ మాథ్యూస్ భాగిర్తిపేట సంఘంలో ఈ నెల 14వ తేదీన బైబిల్ క్విజ్, యవనస్థుల కూడిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్థానిక సంఘ కాపరి బి.రాజు కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బైబిల్ క్విజ్ ను, మత్తయి మార్కు లూక, యోహాను సువార్తల నుండి నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని, ప్రథమ బహుమతిగా రూ.5000, ద్వితీయ బహుమతిగా రూ.3000, తృతీయ బహుమతిగా రూ.2000 లు విజేతలకు ఇవ్వనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల, కాట్రపల్లి, మొగుళ్ళపల్లి మిషన్ సంఘాలతో పాటు ఇతర సంఘాల వారు కూడా పాల్గొన వచ్చునని, పాల్గొనే వారు రూ.50లు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ కొరకు 7396506396 నెంబర్ సంప్రదించగలరని సూచించారు. ఇప్పటి వరకూ 17 సంఘాల వారు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. ఈ కూడికలకు ప్రత్యేక ఆహ్వానితులుగా పరకాల మిషన్ ఇంచార్జీ రెవ్ ప్రత్యూష్ బాబు కురియన్, కాట్రపల్లి, మొగుళ్ళపల్లి మిషన్ ఇంచార్జీలు, అన్నా జాన్ గాంధీ నగర్, రెవ్ బాబు రావు, అన్ని సంఘాల పాస్టర్లు పాల్గొననున్నారని ఆయన తెలిపారు. ఈ పోటీల్లో అనేకులు పాల్గొని దేవుని వాక్యం విని దేవుని కృపకు పాత్రులు కాగలరని, దేవుని దీవెనలు పొందగలరని భాగిర్దిపేట సంఘ సభ్యులు, సంఘ కాపరి బి.రాజు కుమార్ తెలిపారు.

# జల్ హీ అమృత్ కార్యక్రమ లక్ష్యాలను అమలు చేయండి

### నగర మేయర్ గుండు సుధారాణి

### ఇంజనీరింగ్ అధికారుల తో సమావేశం

### ప్రాజెక్ట్ లో వివిధ కేటగిరిల ఏర్పాటు కు అంచనాలు రూపొందించండి



వరంగల్, మే 09, మేజర్ న్యూస్ సూర్య: కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 లో భాగంగా చేపడుతున్న జల్ హీ అమృత్ కార్యక్రమ లక్ష్యాలను అమలు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. కేంద్ర గృహ పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆస్కి తో కలిసి నగరంలో చేపట్టనున్న అంశాల పై బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో స్మార్ట్ సిటీ, ఇంజనీరింగ్ అధికారులతో జరిగిన సమావేశం లో మేయర్ పాల్గొని సమర్ధవంతం గా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ బల్దియా కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే గురువారంహైదరాబాద్ లో సమావేశంలో హాజరైన తదుపరి చేసిన సూచనల మేరకుజల్ హీ అమృత్ కార్యక్రమం లో భాగం గా స్టార్ రేటింగ్ ర్యాంకింగ్ ప్రకారం అమృత్ నగరాలకు కేటాయించిన ర్యాంకింగ్ లో భాగం గా జిడబ్ల్యూ ఎంసీ కు ప్రభుత్వం రూ. 3 కోట్ల కేటాయించినట్లు తెలిపారు. అందులో రూ.2.10 కోట్లు మంజూరు చేసిన నేపధ్యంలో నగరంలోని5 ,15 ఏం ఎల్ డి ఎస్టిపి లలో ఆన్లైన్ కంటినీయస్ మానిటరింగ్ సిస్టమ్ ఏర్పాటు కు,ఎస్ టి పి భవనాల మీద సోలార్ ఎనర్జీని తయారు చేయడం కోసం ప్యానెల్స్ ను ఏర్పాటు చేసి ప్రతి రోజు 70 కిలో వాట్స్ ఉత్పతి చేసే యూనిట్ కు, 15 ఏం ఎల్ డి ప్లాంటు యందు మురికి నీటిని శుద్ధీకరించి పరిశ్రమలకు పంపడానికి వీలుగా (రీ యూజ్) ఏర్పాటు చేయుటకు మొత్తం గా రూ.3 కోట్లకు ప్రతిపాదనలు పంపించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమం లో ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాస్, స్మార్ట్ సిటీ పి ఎం సి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల తీరును ఖండించిన జర్నలిస్టు సంఘాలు

### భూపాలపల్లిలో నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన

భూపాలపల్లి రూరల్ మే 09 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో జర్నలిస్టులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేశారు. ఏపీలోని విజయవాడలో 'సాక్షి' ఎడిటర్ ధనుంజయరెడ్డి నివాసంలో పోలీసులు సోదాలు చేసి భయభ్రాంతులకు గురిచేయడాన్ని స్థానిక జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. కాకతీయ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులందరు నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లేకార్డులు చేబూని జయశంకర్ విగ్రహం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఏపీ ప్రభుత్వం, పోలీసుల వ్యతిరేక నినాదాలు చేశారు. పత్రికా స్వేచ్ఛను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల నాయకులు మాట్లాడుతూ కార్డెన్ సెర్చ్ పేరుతో సాక్షి ఎడిటర్ ఇంట్లో సోదాలు





నిర్వహించడం సిగ్గుమాలిన చర్య అన్నారు. రాజకీయ కుట్రలో భాగంగా కక్షపూరితంగానే ఎడిటర్ ఇంటికి వెళ్లి పోలీసులతో ఏపీ ప్రభుత్వం డ్రామా ప్లే చేయించిందని మండి పడ్డారు. పోలీసులను అడ్డుపెట్టుకొని ఎడిటర్లు, జర్నలిస్టులను నియంత్రించాలనుకోవడం అవివేక మన్నారు. పత్రిక స్వేచ్ఛను అడ్డుకున్న ప్రతీ రాజకీయ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు సామంతుల శ్యామ్, తడుక సుధాకర్ గౌడ్, ఎడ్ల సంతోష్, దొమ్మటి రవీందర్, తిక్క ప్రవీణ్, సారేశ్వర్ రావు, కడపాక రవి, ప్రవీణ్, శేఖర్ నాని, రాజు, వెంకన్న, పవన్, క్యాతం మహేందర్, దేవేందర్, విద్యార్థి సంఘం నాయకులు జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

### సిఐటియు జిల్లా అధ్యక్షులు బందు సాయిలు

భూపాలపల్లి రూరల్ మే 09 మేజర్ న్యూస్ సూర్య: కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోర్సును రద్దు చేయాలని. ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని జాతీయ,రాష్ట్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు,అసోసియేషన్ల పిలుపుతో కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియు జిల్లా అధ్యక్షుడు బంద్ సాయిలు, కార్యదర్శి చెన్నూరు రమేష్ ఆధ్వర్యంలో, దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసును విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని ఈ సార్వత్రిక సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా సంపూర్ణ మద్దతును ప్రకటించిందని. సమ్మె రోజున గ్రామీణ బందుకు ఎస్ కె యం పిలుపునిచ్చిందని.ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక వర్గం మే 20న జరిగే సమ్మెకు సమాయత్తం కావాలని సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులందరూ ఈ సమ్మెకు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సహాయ కార్యదర్శి ఆకుదారి రమేష్, నాయకులు సిహెచ్ రవికుమార్ రాజేందర్ ఆకుల రవి



లతోపాటు 50 మంది కార్మికులు పాల్గొన్నారు.

# కేంద్రం పై సమరానికి సై అంటున్న జీపీ కార్మికులు




## కేంద్రం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లను వెంటనే వెనక్కి తీసుకోవాలి

### సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు చక్రపాణి




కమలాపూర్ మే 09 మేజర్ న్యూస్ సూర్య : శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక ప్రాణ త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ 4 లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికుల పొట్టకొట్టాలని చూస్తుందని సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు చక్రపాణి అన్నారు. శుక్రవారం కమలాపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో మే 20న నిర్వహించ తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4 లేబర్ కోడ్ లు అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుందని కార్మికుల సమిష్టి బేరాసారాలు నిర్వీర్యం అవుతాయని ఉద్యోగ భద్రత ఉపాధి కోల్పోయే అవకాశం ఉందని అందుకే కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ ల ద్వారా కార్మికులను విచ్ఛిన్నం చేయాలని చూస్తుందన్నారు. ఇది గమనించిన కార్మిక సంఘాలు పోరాటానికి సిద్ధమయ్యాయని అన్నారు. ఈనెల 20 న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. భారత కార్మిక వర్గాన్ని కట్టు బానిసలాగా మార్చే 4 లేబర్ కోడ్ ల అమలుకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వంపై యుద్ధానికి కార్మిక లోకం సిద్ధంగా ఉందని హెచ్చరించారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సుమారు 60 వేల మంది పంచాయతీ ఉద్యోగ కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాట్ల భాస్కర్, మండల అధ్యక్షులు ఇసంపల్లి ఐలయ్య కార్మికులు శనిగరపు పురుషోత్తం, ఒస్కుల రమేష్, మేకల అరుణ,ఒస్కుల అరుణ, పుల్ల శ్రీదేవి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల మాటలు అవివేకం



## గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల వెంకటస్వామి యాదవ్

## కాంగ్రెస్ యూత్ డివిజన్ కార్యదర్శి మండల రాహుల్

మల్హార్, మే 09 మేజర్ న్యూస్ సూర్య :బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉనికి కోసం కిషన్రావుపెల్లి రోడ్డు గురించి మాట్లాడుతూ పబ్బం గడుపుతున్నారని కాంగ్రెస్ పార్టీ పెద్దతూండ్ల గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల వెంకటస్వామి యాదవ్, కాటారం యూత్ డివిజన్ కార్యదర్శి మండల రాహుల్ ఆరోపించారు. శుక్రవారం మండలంలోని పెద్దతూండ్ల లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కిషన్రావుపల్లి రోడ్డు నిర్మాణం కోసం మంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ నాయకులు చేసే అసత్య ఆరోపణలకు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కిషన్రావుపెల్లి అటవీ మార్గానికి పుట్ట మధు ఎందుకు క్లియరెన్స్ ఇప్పించలేదో సమాధానం చెప్పకుండా బిఆర్ఎస్ నాయకులు అవివేకంగా మతిస్థిమితం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ నాయకులపై చిల్లర ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ రోజు అనేక మంది పేదలు సన్నబియ్యం తింటుంటే ఓర్వలేక లేని పోని ఆరోపణలతో బిఆర్ఎస్ నాయకులు పబ్బం గడుపుతున్నారని అన్నారు. ఊసరవెల్లిల రంగులు మార్చే నాయకులు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. మీ జీవితాలే కాంగ్రెస్ పార్టీ నుండి మొదలయ్యాయనే విషయాన్ని గుర్తుచేసుకోవాలిని ఘాటుగా విమర్శించారు. పుట్ట మధు మెప్పు కోసం కాంగ్రెస్ ను విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంత్రి రాజ సమ్మయ్య, రమణారెడ్డి, సదయ్య, పోలం రవి, శేఖర్, వేణు, సమయ్య, సారయ్య, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## మే 27న జరిగే ఆటో ఆకలి కేకల మహాసభను విజయవంతం చేయండి

తొర్రూర్ మే 9 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27న హైదరాబాదులో తలపెట్టిన ఆటో ఆకలికేకల మహాసభను ఆటో కార్మికులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఆటో జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఈ మహాసభలు విజయవంతం చేయాలని కోరుతూ తొర్రూర్ మండలంలోని లోకల్ ఆటోలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం వల్ల ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయామని ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకానికి ప్రత్యామ్నాయంగా ఏడాదికి ఆటో కార్మికునికి 12000 ఇస్తానని చెప్పి ప్రభుత్వం మాట మార్చింది అన్నారు. కావున కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే, ఆటో వాళ్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ టౌన్ అధ్యక్షుడు మంగళపల్లి ప్రసాద్. గొల్లపల్లి నరేష్ గుండాల రంజిత్..సదానందం మంగళపల్లి ప్రతాప్. మల్లేష్.. యాకన్న. . వెంకన్న. మల్లేష్. యాకయ్య . కుమార్. భద్రయ్య. రాజు. రామ్మూర్తి. వెంకటేష్. ఉపేందర్. కృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సన్నిధిలో ధన ఫల పూజ




జఫర్ గడ్, మే 9 మేజర్ న్యూస్ సూర్య:వాసవిమాత సన్నిధానంలో శుక్రవారం ఆర్యవైశ్య మహిళలు ధన,ఫల,పుష్పములతో పూజాది కార్యక్రమములు నిర్వహించారు.మండల కేంద్రం లోని ఆర్యవైశ్య సంఘంలో గత మూడు రోజుల నుండి మరిపెడ వాసవీ పీఠం అధిపతి అనీల్ నేతృత్వంలో పూజా కార్యక్రమములు నిర్వహిస్తున్నారు.గురువారం భక్తి శ్రద్ధలతో 108 ఫలములు,పుష్పములు,నాణెములతో మహిళలు పూజలు నిర్వహించారు. జగతి మొత్తం పూలు,పండ్ల వృక్షాలతో కళకళలాడాలని, ప్రజలు పేదరికంలో ఉండకూడదనేది ఈ పూజ యొక్క విశిష్ఠత అని పౌరోహితులు అనీల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలుఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు అంచూరి యుగందర్ ,దాంశెట్టి సోమన్న,ఇమ్మడి అశోక్ ,గందె సోమన్న,బజ్జూరి మణికాంత్ బోనగిరి శ్రవణ్ కుమార్ ,గందె మురళి, గందె సీతారాములు,దొడ్డ రమేష్ ,కొనిశెట్టి వెంకన్న,బెలిదె హరిశంకర్ ,బెలిదె వెంకన్న,బజ్జూరి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 14న రామప్ప కు పర్యాటకుల అనుమతి లేదు




## మిస్ వరల్డ్ పోటీ మహిళలకు ప్రతి ఒక్కరు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్యప్రతినిధి మే 9 (మేజర్ న్యూస్): ఈ నెల 14వ తేదీన మిస్ వర్డ్ లో పాల్గొనే పోటీ మహిళలు వెంకటాపూర్ మండలంలోని పాలంపేట లో గల యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి సందర్శించనున్నారని, ఆరోజు రామప్ప సందర్శించడానికి పర్యాటకులకు అనుమతి లేదని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 14వ తేదీ సాయంకాలం నాలుగు గంటల సమయంలో 30 నుండి 35 మంది సుందరీమణులు రామప్ప దేవాలయాని సందర్శించనున్నారని, దాదాపు మూడు గంటల పాటు రామప్పలో ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా పర్యాటకులకు ఎలాంటి అనుమతి ఉండదని, పాలంపేట గ్రామం వద్ద గల ఆర్చి లోపలికి మధ్యాహ్నం 2 తర్వాత ఎవరికి అనుమతి ఉండదని, పర్యాటకులకు నిలిపివేస్తామని వివరించారు. దాదాపు 5 కిలోమీటర్ల వరకు డ్రోన్ కెమెరాలను నిషేధించడం జరిగిందని, రామప్ప దేవాలయం లోపల పాత్రికేయులు ఎలాంటి ఫోటోలు వీడియోలు తీయడానికి అవకాశం లేదని తెలిపారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ లోనే పాత్రికేయులకు అనుమతి ఉంటుందని, ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి ఏమాత్రం అవకాశం ఉండదని స్పష్టం చేశారు. రామప్పను సందర్శించనున్న మిస్ వరల్ పోటీ మహిళలకు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు తెలిపే విధంగా చర్యలు తీసుకుంటున్నామని,



సుందరిమనుల పర్యటన దృశ్య అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ మాట్లాడుతూ మిస్ వరల్ పోటీ మహిళలు రామప్పను సందర్శించనున్న సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని, ఆరోజు పర్యాటకులకు ఎలాంటి అనుమతి ఉండదని వివరించారు. పలు దేశాలకు చెందిన సుందరీమణులు పర్యటిస్తున్న సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నామని అన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం తీసుకుంటున్న ముందస్తు చర్యలకు ప్రజలు, పాత్రికేయులు సహకరించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా పౌర సంబంధాల అధికారి యం. డి. రఫిక్, సిబ్బంది, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



భూ సమస్యలు ఉన్నవారు

రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు అందజేసి

## భూ సమస్యలు పరిష్కరించుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వర్ధన్నపేట ,మే 09 మేజర్ న్యూస్ సూర్య: భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు అందజేసి భూ సమస్యలు పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పైలట్ ప్రాజెక్టుగా వర్ధన్నపేట మండలం ఎంపికైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వర్ధన్నపేట మండలంలోని



చెన్నారం గ్రామంలో భూ భారతిలో భూ సమస్యలపై రైతులు అందించిన దరఖాస్తులను ,రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్లను పనితీరును కలెక్టర్పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు చట్టంపై అవగాహన కల్పించి, వారి సందేహాలను కలెక్టర్ నివత్తి చేశారు.అనంతరం చెన్నారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుని ఎంపికకు క్షేత్ర స్థాయిలో స్థితిగతులను పరిశీలించి నిబంధనల మేరకు అత్యంత నిరుపేదను పారదర్శకంగా ఎంపిక చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ విజయ్ సాగర్, రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాన్ని ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలి

### అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ అర్బన్ , మే 09, మేజర్ న్యూస్ సూర్య: పట్టణాన్ని ఎప్పుడు పరిశుభ్రం గా ఉంచాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు





శుక్రవారం మున్సిపల్ కార్యాలయం లో వివిధ అంశాల మీద సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రం గా ఉంచడం లో పారిశుద్ధ కార్మికుల పాత్ర కీలకమైందన్నారు శానిటేషన్ నిర్వహణ లో ఎలాంటి నిర్లక్ష్యం



ఉండకూడదన్నారు తాగునీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు ఉండద్దని, పట్టణ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సంబందించిన పూర్తి అయిన వెరిఫికేషన్ వివరాలను త్వరగా ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు పట్టణంలో ట్రేడ్ లైసెన్స్ లేని షాప్ లు ఒక్కటీ కూడ ఉండకూడదని, ఎల్ఆర్ఎస్ ఫీజు కట్టిన వారికి ప్రొసీడింగ్ లు జారీ చేయాలన్నారు మున్సిపల్ పరిధిలో గల 154 మంది పారిశుద్ధ కార్మికులకు రెండు జతల యూనిఫామ్ లను,టవల్ లను అదనపు కలెక్టర్ అందించారు. కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆర్వో లు, ఆర్ ఐ, శానిటేషన్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

### మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను

### జయప్రదం చేయండి: చాగంటి వెంకటయ్య

నెక్కొండ, మే 9 మేజర్ న్యూస్ (సూర్య): కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య డిమాండ్ చేశారు. నెక్కొండలో శనివారం సార్లు అత్యధిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ రూపొందించిన పోస్టర్ను విడుదల చేశారు. మండల ప్రధాన కార్యదర్శి చెలకలపల్లి వీరస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య మాట్లాడుతూ మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు . కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఇరవై తొమ్మిది కేంద్ర కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందనీ ,1991 తర్వాత దేశంలో అమలు జరిగిన నూతన ఆర్థిక విధానాలు ముఖ్యంగా 2014 సంవత్సరం తర్వాత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నయా ఉదారవాద విధానాలను వేగవతంగా అమలు చేస్తున్నదన్నారు .పెట్టుబడిదారులు కాంట్రాక్టుల ప్రయోజనాలు లాభాల కోసం కార్మిక వర్గాన్ని ఆధునిక బానిసలుగా చేసేందుకే ఈ నాలుగో లేబర్ కోడ్లను తెచ్చిందనీ విమర్శించారు.ఈ ఈ కోడ్లు గనక అమలయితే కనీస వేతనాలు హక్కుగాని పీఎఫ్ ఈరోస్ సౌకర్యాలు గాని సమ్మె చేసే హక్కు గాని బేరసారాల హక్కు



గాని కోల్పోయే పరిస్థితి ఉందనీ ఆందోళన వ్యక్తం చేశారు.ఈరోజు



ఉన్నటువంటి ఎనిమిది గంటల పని విధానం 12 గంటలకు పనులు చేయాలని నిబంధనలను తీసుకొస్తుందని,సంఘాలు పెట్టుకునే హక్కును కూడా పూర్తిగా కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. యాజమాన్యాలు చెప్పింది వినాలని, ఏమీ అడగకూడదని, బానిసలుగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయబోతున్నదన్నారు. కార్మిక వర్గం అంతా గ్రామ పంచాయతీ కార్మికులు అంగన్వాడిటీచర్స్ ,ఆశ కార్యకర్తలు,ఉపాధి హామీ పథకం కూలీలు.ఐకెపి సిఏలు .ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్, వ్యవసాయ కార్మికులు,హమాలి కార్మికులు. ఆటో కార్మికులు వివిధ షాపులలో పనిచేస్తున్న కార్మికులు ,గుమస్తాలు, భవన నిర్మాణ కార్మికులు, అసంఘటిత కార్మికులందరూ రైతులు తమ హక్కులను కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. తక్షణమే కార్మిక వర్గం అంతా ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మె రైతు సంఘం సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొని మండల కేంద్రంలో జరిగే ర్యాలీలో పాల్గొని గ్రామీణ బందును విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో ఈదునూరి సాయిలు.,మేరగు మదార్,. బానోతు మోహన్. ఇటికాల సాంబరాజు. బానోతు దేవేందర్. చెరుకు ప్రభాకర్. సింగారపు యాకయ్య ,గుజ్జునూరి రాజు. కర్ణాకర్ కనకం కృష్ణ బసిక శ్రీను ఇదునూరి వెంకటేష్. స్వరూప. సబిత, యాకలక్ష్మి ,ఎలీషా నాగమ్మ ,బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు

---

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి మే 9 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పానిష్ తండా గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు భూక్య భిక్షపతి కూతురు వివాహం శుక్రవారం తమ నివాసంలో జరుగగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి వివాహానికి హాజరై నూతన వధూవ రులను ఆశీర్వదించారు వారికి బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు వారి వెంట బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మూనావత్ నరసింహ నాయక్ మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి బద్రి నాయక్ సోషల్ మీడియా ఇన్చార్జి ఆశరఫ్ పాషా చందు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఎవరైనా అనుమానిత వ్యక్తులు కానీ వాహనాలు కానీ కనిపిస్తే పోలీసు వారికి సమాచారం అందించాలి

### ఎస్ఐ మాలోత్ సురేష్

నర్సింహుల పేట మే 9 సూర్య మేజర్ న్యూస్. మండల ప్రజలకు ఎవరైనా అనుమానత వ్యక్తులు గాని వాహనాలు కానీ కనిపిస్తే పోలీసు వారికి సమాచారం అందించాలి, స్థానిక ఎస్ఐ మాలోత్ సురేష్. అనంతరం ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు శుక్రవారం వరంగల్ టు ఖమ్మం జాతీయ రహదారి తో పాటు





మండల వ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీ లు చేపడుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.ప్రజలకు ఎటువంటి అనుమానిత వ్యక్తులు, వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీస్ లకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. భారత్,పాకిస్తాన్ యుద్ధ వాతావరణం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్ఐ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## భారత సైన్యానికి మద్దతుగా ఎల్లారెడ్డిపల్లి

# హనుమాన్ భక్తుల ప్రత్యేక పూజలు

వెంకటాపూర్(రామప్ప) మే 9 మేజర్ న్యూస్ సూర్య: దేవాదాయ శాఖ పిలుపుమేరకు శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డి పల్లి గ్రామంలో హనుమాన్ భక్తులు, గ్రామస్తులు గ్రామంలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో భారత సైన్యానికి మద్దతుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు కొలనుపాక సదాశివుడు ఆంజనేయ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ భక్తులకు, గ్రామస్తులకు మనోధైర్యాన్ని ప్రసాదించారు. ఆపరేషన్ సింధూర్లో పోరాడుతున్న భారత్ సైన్యానికి ఎలాంటి హాని జరగకుండా చూడటం తో పాటు శత్రు సైన్యం నశించే విదంగా చూడాలని ఆంజనేయస్వామిని వేడుకున్నారు. అదేవిధంగా ఆపరేషన్ సింధూర్ కార్యక్రమం విజయవంతం కావాలని ఆలయంలో స్వామివారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో హనుమాన్ భక్తులు బేతి సతీష్ యాదవ్, బైకని కుమార్, బేతి సదానందం, బొల్లవేన నరేష్, గండ్రకోట రమేష్, బోయిని నరేందర్, కొలనుపాక సంపత్, కొలనుపాక శివుడుతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



# పాకిస్తాన్ వక్రబుద్ధిని మాను కోవాలి

### దేశ సైనికులకు అండగా ఉంటాం



చిట్యాల, మే 9 మేజర్ న్యూస్: పాకిస్తాన్ తన వక్రబుద్ధిని మానుకొని భారతదేశంతో కవ్వింపు చర్యలను మానుకోవాలని మండల మాజీ కోఆప్షన్ సభ్యులు రాజ్ మహమ్మద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కొసర్ ఏ మసీదులో ముస్లిం అందరు పాల్గొని పాకిస్తాన్ డౌన్ డౌన్ భారత్ మాతాకీ జై అనే నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా మండల కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ ఏప్రిల్ 22వ తేదీన పాకిస్తాన్ ఉగ్రవాదులు జమ్ము కాశ్మీర్ లోని పహల్గాం లో 26 మందిని కాల్చి చంపడం దుర్మార్గపు చర్య అన్నారు. ఉగ్రవాదులపై పోరుకు భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ పేరిట పాకిస్తాన్ లోని ఉగ్రస్థావరాల పైదాడి చేయడం భారత ప్రభుత్వానికి త్రివిధ దళాల జవాన్లకు అభినందనలు తెలుపుతూ అండగా ఉంటామన్నారు. వక్రబుద్ధితో పాకిస్తాన్ భారతదేశం లోని సరిహద్దు ప్రాంతాల పైన అమాయక ప్రజల పైన దాడి చేస్తూ యుద్ధం చేస్తున్నదని ఈ యుద్ధంలో భారత సైన్యానికి ఆత్మస్థైర్యాన్ని కలిగించి మన దేశ ప్రభుత్వానికి అండగా నిలవాలని, ప్రతి ముస్లిం పౌరుడు భారత్ మాతాకీ జై అంటూ నినాదం చేస్తూ మన దేశం పాకిస్తాన్ పై విజయం సాధించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మొహమ్మద్ అజ్మత్ మియా, హైదర్ పాషా, మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇష్టానుసారంగా మద్యం అమ్మకాలు

### పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు
### మద్యం దుకాణం లో ఫ్రిజ్ ఏర్పాటు చేయాలి
### అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బందేల తిరుపతి

తాడ్వాయి మే09మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కటాపూర్ గ్రామంలో ఉన్నటువంటి మద్యం దుకాణంలో అధిక ధరకు మద్యం అమ్మకాలు జరుపుతున్నారని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బందేలా తిరుపతి అన్నారు. ఒక్కొక్క కోటర్ పై 10,బీరు పై 10 రూపాయలు అదనంగా తీసుకుంటున్నారు.దిని వల్ల మద్యం ప్రియులు నష్ట పోతున్నారు అని సమయ పాలన పాటించకుండా వాళ్ళకి ఇష్టం ఉన్నపుడు వచ్చి దుకాణం తీసుతున్నారని ఉదయం 11 గంటలకు తీయాల్సి ఉండగా 12 గంటలకు మద్యం దుకాణం తీసుతున్నారు. సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణం తీసి ఉండాలి కానీ సాయంత్రం 4 గంటలకు మద్యం దుకాణం బందు చేసి వెళ్తున్నారు.ఫ్రిజ్ పెట్టవలసి ఉండగా ఇప్పటివరకు ఫ్రిజ్ కూడా పెట్టకుండా దుకాణం నడుపుతున్నారనని,ఫ్రిజ్ లేకపోవడం వల్ల బెల్టు షాపులలో ఒక్కో బీర్ కు 230 పెట్టి మద్యం ప్రియులు తాగడం వల్ల జేబులకు చిల్లు పడుతున్నాయి, ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు.

## బైక్ ను ఢీ కొట్టిన లారీ

### ఒకరి మృతి..మరొకరికి తీవ్ర గాయాలు



గీసుకొండ మే 09 మేజర్ న్యూస్ (సూర్య) అతివేగంగా వస్తున్న లారీ బైక్ ను ఢీకొట్టడంతో యువకుడు మృతి చెందడంతో పాటు ఒకరికి తీవ్రగాయాలైన సంఘటన చింతలపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గౌతమ్ కార్తీక్,21 సం.లు, చింతల పల్లి రైల్వే స్టేషన్ అను అతడు తన స్నేహితుడైన తోట కార్తికేయను ఇంటి వద్ద దింపడానికి పల్సర్: టీజీ-24-5457 బండి పై సంగెం వైపు వెళ్ళుచుండగా మధ్యాహ్నం 2:15 సమయంలో సంగెం వైపు నుండి వస్తున్న లారీ నెంబర్ : ఏపీ 07టీడీ 2349 నడుపుతున్న వ్యక్తి అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి కార్తీక్ బండికి ఢీకొట్టగా బండి పై ఉన్న కార్తీక్ తోపాటు కార్తికేయ ఇద్దరు కింద పడటంతో వారికి బలమైన గాయాలు అయ్యాయి.వారిని స్థానికులు ఎంజీఎం హాస్పిటల్ కి తీసుకెళ్లారు, గౌతం కార్తీక్ చికిత్స పొందుతూ 8వ తేదీ సాయంత్రం 5:35కు చనిపోయాడని, తోట కార్తికేయ గార్డియన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు గౌతం కార్తీక్ తల్లి కిష్టాపురం స్వరూప రాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు గీసుకొండ సీఐ ఏ. మహేందర్ తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కుల గణన, జన గణన నిర్ణయం పట్ల హర్షం

### ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి

### పాలాభిషేకం చేసిన బీజేపీ శ్రేణులు

నర్సింపేలపేట మే 9 సూర్య మేజర్ న్యూస్. కేంద్ర ప్రభుత్వం కూలదరణ జన గణన, జనగణన నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి శ్రేణులు. బిజెపి మండల అధ్యక్షులు సురాబోయినా సతీష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి బిజెపి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి మదన్ నాయక్ గారు పాల్గొనడం జరిగింది అనంతరం మదన్ నాయక్ గారు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం





జనగణనతో పాటు కుల గణన చేస్తామని ప్రకటించడం పట్ల బిజెపి మండలం పక్షాన భారత ప్రభుత్వానికి నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలతో అభిషేకం చేస్తున్నాం అన్నారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగనల సర్వే తప్పుల తడకగా ఉందన్నారు కొంతమంది నివాసాలకు సర్వే బృందాలు వెళ్లకుండానే కుల గణన సర్వే నిర్వహించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే కారణంగా కొన్ని కులాలకు నష్టం జరిగిందని అన్నారు. దేశవ్యాప్త జనగణన, కులగణన సర్వే దేశవ్యాప్తంగా చేయడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్ణయించడం చారిత్రాత్మక నిర్ణయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు గండి రమేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఎరనాగి కుమారస్వామి,ఉపాధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, యువమోర్చా అధ్యక్షుడు పొడుపుగంటి అంజి, మోర్చా నితీష్ కుమార్,ప్రేమ్ కుమార్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలు

**ఈ నెల 12న స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుక**

**స్వామి దర్శనం కోసం తరలి వస్తున్న భక్త జనం**

**మే 17 వరకు జరగనున్న జాతర ఉత్సవాలు**

**శుక్రవారం ఘనంగా జరిగిన దైత అమ్మవారికి అభిషేకం, గరుడ దివాసం కార్యక్రమం**







మంగపేట, మే 9, సూర్య( మేజర్ న్యూస్):రెండవ యాదగిరి గుట్టగా ప్రసిద్ధి గాంచిన ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయం మల్లూరు గ్రామ సమీంలో ఉన్న దట్ట మైట అరణ్యంలోని ఈ దేవాలయం 4796 సంవత్సరాల వయస్సు కలిగి శాతవాహన శకం రెండవ శతాబ్దంలో నిర్మించినట్టు పండితులు చెబుతుంటారు. ఈ ఆలయంకి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తో పాటు ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర తదితర రాష్ట్ర ల నుంచి సైతం వేలలో భక్తులు తరలి వస్తుంటారు. గర్భగుడిలో గల స్వామి వారి విగ్రహం 9 అడుగుల 2 అంగుళాల ఎత్తు కలిగి శంకు చక్ర గదాయుదాలతో నిత్యం భక్తులకు దర్శనమిస్తారు. శని, ఆదివారం సెలవు దినాల్లో ఆలయం భక్తులతో కిక్కిరిసిపోతుంది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తారు.

### -సహజ శరీరం కలిగిన స్వామి వారు

లక్ష్మీ నరసింహస్వామి హేమాచల గుట్టపై సహజ శరీర సౌదర్యం కలిగి ఉండటం ఇక్కడి ప్రత్యేకత. మానవ శరీరం వలే మెత్తగా ఉండి శరీరంనిండా రోమాలు కలిగి ఉంటాడు. అదేవిధంగా నాభిలో నుంచి ద్రవల్లిక(చీము) కారుతూ ఉంటుంది. దీనిని గర్భ, ఆరోగ్య సమస్యలు తొలగి పోవడానికి నాభి చందనంగా భక్తులకు ఆలయ అర్చకులు అందజేస్తారు.

### - నిత్యం ప్రవహిస్తున్న చింతామణి జలపాతం

సహజ సిద్ద ఔషద గుణాలు కలిగి నిత్యం ప్రవహిస్తున్న చింతామణి జలపాతం ఆలయానికి మరో ప్రత్యేకత. దీనికి రాణి రుద్రమదేవి నామకరణం చేసినట్లు పురాణాలు చెపుతున్నాయి. ఈ జలపాతం దేవాలయానికి సుమారు 100 అడుగుల దూరంలో ఉండి ఈ నీళ్ల త్రాగితే అన్ని రుగ్మతలు దూరం అవుతాయని భక్తుల నమ్మకం. అదేవిధంగా ఈ నీటిని ఇతర దేశాలకు సైతం తీసుకు పోతున్నట్టు భక్తులు చెపుతుంటారు.

### - ఈ నెల 17 వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలు

ప్రతీ సంవత్సరం మే నెలలో నిర్వహించు లక్ష్మీ నరసింహ స్వామి జాతర ఉత్సవాలు ఈ పవిత్రమైన పుణ్యక్షేత్రంలో చల్లని పందిల్ల నడుమ ప్రకృతి సిద్ధమైన అరణ్యంలో ఈ ఏడాది మే 8 న ప్రారంభం కావడంతో భక్తులు స్వామి దర్శనం కోసం తరలి వస్తున్నారు. ఈ నెల 8 నుంచి 17 వరకు జరగనున్న జాతర ఉత్సవాలలో భాగంగా ముఖ్యంమైన గట్టం లక్ష్మీ నృసింహస్వామి, ఆది లక్ష్మీ, చెంచులక్ష్మి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం అభిజిత్ లగ్నంలో సీతారామ చంద్రస్వామి ఆలయ అర్చకులు మురళీ కృష్ణమా చార్యుల బృందం ఆధ్వర్యంలో ఈ నెల 12న నిర్వహించనున్నట్టు ఎండో మెంట్ అధికారులు వెల్లడించారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయ ప్రారంభంలో ఉన్న దైతమ్మ తల్లికి వైభవంగా అభిషేకం నిర్వహించి సాయంత్రం గరుడ దివాసం కార్యక్రమం నిర్వహించారు.

---

## ఘనంగా బాణాల సంజీవ జన్మదిన వేడుకలు

**ఘనంగా సెలబ్రేట్ చేసిన 2008-09 ఎస్ఎస్సి బ్యాచ్**



నెల్లికుదురు మే 9 మేజర్ న్యూస్ (సూర్య) 2008 9 ఎస్ఎస్సి బ్యాచ్ కి చెందిన బాణాల సంజీవ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించార. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన అద్దంకి యువసేన మండల అధ్యక్షులు 2008 9 ఎస్ఎస్సి బ్యాచ్ కి చెందిన బాణాల సంజీవ జన్మదిన వేడుకలను ఎస్ఎస్సి బ్యాచికి చెందిన పూర్వ విద్యార్థులు తోట సురేష్, రుద్రారపు సురేష్, శివరాత్రి కృష్ణ, దైద గణేష్ లు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## రామానుజాపురం నాంచారమ్మ జాతరకు ముఖ్య అతిథులుగా కల్వకుంట్ల కవితక్క

**తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు- రాష్ట్ర ఉపాధ్యక్షులు కేతిరి రాజశేఖర్**



వెంకటాపూర్(రామప్ప) మే 9 మేజర్ న్యూస్ సూర్య : 800 సంవత్సరాల క్రితము కాకతీయ రాజులు ఎరుకల నాంచారమ్మ ను గుర్తించి ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపురంలో ఎరుకల నాంచారమ్మ దేవాలయాన్ని నిర్మించినారు. ఇట్టి దేవాలయాన్ని గత ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం వలన కాకతీయులు నిర్మించిన దేవాలయం యొక్క కళాకౌడాలు విగ్రహాలు లతోపాటు కాకతీయుల కళా సంపద పాడైపోతున్నదని అట్టి కాకతీయుల కళా సంపదను కాపాడుతూ 2017వ సంవత్సరం నుంచి తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీలు కలిసి పెద్ద ఎత్తున కాకతీయుల కళా సంపదను కాపాడాలని ప్రతి సంవత్సరము వైశాఖ శుద్ధ పౌర్ణమి రోజున అంగరంగ వైభవంగా డప్పు సప్పులతో కోలాటాలతో శివసత్తులతో ఊరేగింపుగా అమ్మవారికి బోనాలు అర్పించి ముక్కులు చెల్లిస్తూ తెలంగాణ వ్యాప్తంగా ఎరుకల జాతి యొక్క ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ వస్తున్నామని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కేతిరి రాజశేఖర్ లు పేర్కొన్నారు. ఈ సంవత్సరం కూడా పెద్ద ఎత్తున మే 12 2025 రోజున వెంకటాపూర్ మండల కేంద్రంలోని రామంజపూర్ గ్రామ శివారులోని ఎరుకల నాంచారమ్మ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జాతరను జరిపించబోతున్నాము అన్నారు. ఇట్టి జాతరకు తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు మరియు ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవితను ముఖ్య అతిథులుగా ఆహ్వానించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుతాడి రవికుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు కె మసారం, నాగులు, శ్రీరామ్, ఆనంద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు వరంగల్ జిల్లా అధ్యక్షులు కేతిరి రాజశేఖర్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓని సదానందం ,హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మానుపాటి రమేష్, ములుగు జిల్లా అధ్యక్షులు కేతిరి బిక్షపతి, ప్రధాన కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షులు పల్లకొండ భాస్కర్, కోశాధికారి పాలకుర్తి సురేష్,సాల బాబు, మేడ బంగారయ్యా, పాలకుర్తి ప్రమీల,కూరాకుల సరోజన, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పరిధిలో త్రాగు నీటి సమస్య లేకుండా చూడాలి

**రిజర్వాయర్ నీటిని వాడుకునే విధంగా ఏర్పాట్లు చేయాలి**

**పారిశుద్ధ్య కార్మికుల నియామకం వెంటనే చేపట్టాలి**

**మున్సిపాలిటి అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి**

**మాజీ ఉప ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

స్టేషన్ ఘనపూర్, మే09,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్తు,త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని మాజీ ఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం హన్మకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధిపై మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీని సుందరమైన, అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అంశాల వారీగా చర్చించారు. మున్సిపాలిటీ పరిధిలో వ్యర్థాల సేకరణ, నిర్వహణ పకడ్బంది చేయాలని అన్నారు. చెత్త సేకరణకు స్వచ్ఛ ఆటోలు, చెత్త కుండీల ఏర్పాటు, డ్రైనేజీ క్లినింగ్, పారిశుధ్య కార్మికుల నియామకం వంటివి వేంటేనే చేపట్టాలని సూచించారు.త్రాగు నీటి సరఫరాకు సంబందించి ప్రస్తుతం ఉన్న వాటర్ ట్యాంక్ లు ఎన్ని అదనంగా ఎన్ని అవసరం ఉన్నాయో వాటికీ సంబందించిన అంచనాలు సిద్ధం చేయాలని, అలాగే అంతర్గత పైప్ లైన్లను వచ్చే 10ఏళ్లకు 50వేల జనాభా అవసరాలకు సరిపడే విధంగా ఉండాలని తెలిపారు. అవసరమైతే ఘనపూర్ రిజర్వాయర్ నుండి నీటిని వాడుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. మున్సిపాలిటీలో ఎక్కడా విద్యుత్ సమస్యలు లేకుండా విద్యుత్ నిర్వహణ ఉండాలని అన్నారు. ప్రతీ కాలనిలో స్ట్రీట్ లైటింగ్, అవసరం ఉన్న చోట పోల్స్ ఏర్పాటు చేయడం, ప్రతీ ఇంటికి మీటర్లు ఏర్పాటు చేయడం, కూడళ్ళలో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేయడం, విద్యుత్ అంతరాయం కలగకుండా డీటీఆర్లు, కండక్టర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.మున్సిపాలిటీ పరిధిలోని ఘనపూర్, శివునిపల్లి, చాగల్ మూడు గ్రామాలలో బీటి రోడ్లు, అంతర్గత సిసి రోడ్లు, డ్రైన్లకు గ్రామాల వారీగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. ఎక్కడా కూడా వర్షపు నీరు నిలవకుండా ఉంచడంతో పాటు మురుగు నీటి కాలువల ఏర్పాటుకు సంబంధించి ఔటింగ్ లేవల్స్ చూసి ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే అవసరం ఉన్న చోట రోడ్డు విస్తరణ చేపట్టాలని తెలిపారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీ కాబట్టి పరిపాలన సౌలభ్యానికి అవసరం అయిన భవన సముదయాన్ని నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని అందుకు కావాల్సిన స్థలాన్ని గుర్తించాలని అన్నారు. మున్సిపల్ కార్యాలయం, మీటింగ్ హాల్, టౌన్ హాల్, గెస్ట్ హౌస్ వంటివి నిర్మించుకోవాల్సి ఉందన్నారు.పట్టణ ప్రజల అవసరాలకు అనుగుణంగా సమీకృత మార్కెట్ ఏర్పాటు చేయాలని అన్నారు. అందుకు సంబందించి తొర్రురు, మహాబూబాద్ మార్కెట్లను పరిశీలించాలని సూచించారు.మున్సిపాలిటీ పరిధిలోని మూడు గ్రామాలలో స్మశాన వాటికలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు. స్టేషన్ ఘనపూర్ పట్టణంలో అనువైన స్థలాలలో పార్కులు అభివృద్ధి చేయాలని సూచించారు. దేవాదుల రిజర్వాయర్ దగ్గర అద్భుతమైన థిమ్ పార్క్ అభివృద్ధి చేయాలని అన్నారు. పట్టణంలో ప్రధాన కూడళ్లను సుందరికణ , అలాగే ప్రధాన రహదారులను విస్తరణ చేయాలని తెలిపారు.స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన పనులకు సంబందించిన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి ప్రభుత్వానికిపంపాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గొడిశాల రవీందర్, అధికారులు, స్థానిక నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్య**

**డిసిఇబి కార్యదర్శి గారే కృష్ణమూర్తి**

రాయపర్తి, మే 9(మేజర్ న్యూస్ సూర్య): ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చి దిద్దడం జరిగిందని,ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్య లభిస్తుందని డిసిఇబి కార్యదర్శి,పాఠశాల ఉపాధ్యాయుడు గారే కృష్ణమూర్తి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఐకేపీ సెంటర్ లో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో ఉచిత విద్యతో పాటు పాఠ్య పుస్తకాలు,దుస్తులు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాల లో నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు. కార్పొరేటర్ స్థాయిలో విద్యార్థులకు ప్రభుత్వము సకల సదుపాయాలను అందిస్తుందని అన్నారు.ఈ విద్యా సంవత్సరం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని రక్షిత 562/600 మార్కులతో జిల్లాలోనే మొదటి ర్యాంక్ సాధించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి సునీత ,ఎస్వీబీ శర్మ,రోజా రాణి, ప్రవీణ్ రెడ్డి , శ్రీనివాస్, ఆర్ సురేందర్, ఎన్ రాధా, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాం కొనుగోలు సెంటర్ ని పరిశీలించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



హసన్పర్తి, మే 09, మేజర్ న్యూస్ (సూర్య): హాసంపర్తి మండలం వంగపాడు లో శుక్రవారం ధాన్యం కోలుగోలు సెంటర్లను శుక్రవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెంటర్లో కనీసం సన్న వడ్లకి కూడా బస్తాలు,లారీలు కొరతతో ఇబ్బంది పడుతున్న రైతుల ఆవేదనను గుర్తించి ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించాల్సిందిగా కోరారు. రాష్ట్రంలో రోజుల తరబడి ధాన్యం కొనుగోలు కోసం ఎదురుచూస్తు రైతులు దయనీయ పరిస్థితిలో ఉన్నారని, రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం, వారి ప్రాణాల మీదకు తెచ్చిందన్నారు. సాగు నీళ్లు అందించడంలో వైఫల్యం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో వైఫల్యం, కాంటాలు పెట్టడంలో వైఫల్యం, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో వైఫల్యం, బడాయిగా చెప్పిన బోనస్ అందజేయడంలో ఘోర వైఫల్యం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈదురుగాలులు, అకాల వర్షాలతో రైతులు దినదినగండంగా గడుపుతుంటే ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని,ఒక వైపు ప్రభుత్వ నిర్లక్ష్యం.. మరోవైపు అకాల వర్షాలతో రైతులకు కన్నీళ్లే మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గ్రామగ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఏ ఒక్క రైతూ నష్టపోకుండా ప్రతి రైతుకూ మద్దతు ధర అందేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పంట కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, నిర్వాహకుల అలసత్వం.. ఫలితంగా అన్నదాతలు అరిగోస పడుతున్నారని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి వారాల కొద్దీ వేచి చూసినా కాంటాలు కావడం లేదని,టార్పాలిన్ కవర్లు ఇవ్వకపోవడంతో, అకాల వర్షాలకు ధాన్యం తడిసి ముద్దవుతున్నదన్నారువివిధ కారణాలు చెప్పి 5కిలోల దాకా తరుగు తీస్తుండటం రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నదన్నారు. 25 శాతం మందికి రుణమాఫీ చేసి పూర్తి రుణమాఫీ జరిగిందని అబద్ధాలు చెప్తున్నట్లు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గం సహా, రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉన్నా పాలకుల్లో మాత్రం ఎలాంటి చలనం లేదన్నారు.

కాంటాలు పెట్టి కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ చెల్లించాలని పెండింగ్ లో ఉన్న 500 కోట్లకు పైగా పంట బోనస్ ను తక్షణం విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండి రజనీకుమార్, బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎండ తీవ్రతకు గురికా వద్దని ఉపాధి హామీ కూలీలకు సూచనలు





ఆత్మకూరు మే 09, మేజర్ న్యూస్ (సూర్య): హనుమకొండ జిల్లా డి ఆర్ డి ఓ/ అడిషనల్ కలెక్టర్ ఎల్ బి (ఎఫ్ ఏ సి)/ మేన శ్రీను ఈ రోజు ఉదయం గూడెప్పాడ్ గ్రామ పంచాయితీ లో జరిగే ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా డి ఆర్ డి ఓ మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో ఉన్న జాబ్ కార్డుల ఆధారంగా ఎక్కువ మంది కూలీలు ఉపాధి హామీ పనుల్లో పాల్గొనేలా చూడాలని అదేవిధంగా ప్రతిరోజు 300 నుండి 307 కూలీ వచ్చే విధంగా కొలతలు ఇచ్చి కొలతల ప్రకారం పనులు జరిగే లాగున చూడాలని, అలాగే కూలీలు కూడా 300 రూపాయలకు తగ్గకుండా కొలతల ప్రకారం పనిచేయాలని సూచించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా ఉదయం 6 గంటల లోపు పని ప్రదేశంలో ఉండి కొలతల ప్రకారం ఎండ తీవ్రత ఎక్కువ కాకముందే పనులు ముగించుకొని వెళ్లాలని ఏమైనా కొలతలు ప్రకారం తక్కువ పని జరిగినట్టయితే సాయంత్రం వేళల్లో వచ్చి మిగతా పని పూర్తి చేసుకోవాలని సలహా ఇచ్చారు. ఎండ తీవ్రత దృష్ట్యా కూలీలకు తగు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో డి. రాజిరెడ్డి ఎపీఓ, జి. రాము ఈ సి. క్రాంతి కుమార్ పిఎస్, సురేష్ టిఏ, రాజుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించండి..
## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య...
## పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య..
## తాళ్లపూసపల్లి గ్రామంలో బడిబాట..



కేసముద్రం, మే 9: పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని,ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని తాళ్లపూసపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య అన్నారు. పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి ఆదేశాల మేరకు ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెంచే కార్యక్రమంలో భాగంగా మే నెలలో ప్రతి శుక్రవారం 9,16,23,30 జూన్ 6 తేదీన అన్ని పాఠశాలల్లో పిటిఎం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని జారీచేసిన ఆదేశానుసారము శుక్రవారం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య ఆధ్వర్యంలో గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య, ఉపాధ్యాయులు తాళ్లపూసపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న తల్లిదండ్రుల వద్దకే వెళ్లి అక్కడే సమావేశాన్ని నిర్వహించి,విద్యార్థులను తమ పాఠశాలకు పంపించాలని కోరారు. పాఠశాల నుండి 25 మంది విద్యార్థులు 10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరై 100 శాతం ఉత్తీర్ణత సాధించారని తల్లిదండ్రులకు వివరించి అడ్మిషన్ల పెంపు కోసం సహకరించాలని కోరారు. పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనుకయ్యతో పాటు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది ,గ్రామ ప్రజలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ లందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

## ఎమ్మెల్యే కు వినతిపత్రం సమర్పించిన
## గూడూరు జర్నలిస్ట్లు
## సానుకూలంగా స్పందించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే
## డాక్టర్ భూక్య మురళినాయక్



గూడూరు మే 9 మేజర్ న్యూస్ (సూర్య ):ఏజెన్సీ మండలంగా ఉన్న గూడూరులో జర్నలిస్ట్ లందరికీ ఒకేచోట ఇంటిస్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం కొంత కష్టమని చెబుతున్న నేపథ్యంలో..., మండలంలోని వర్కింగ్ జర్నలిస్ట్ లందరికీ వారి..వారి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి న్యాయం చేయాలని కోరుతూ టియుడబ్ల్యూజే(ఐజేయు) గూడూరు మండలశాఖ అద్యక్షులు యాకాంబ్రం ఆద్వర్యంలో శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి తోపాటు గూడూరు మండలానికి చెందిన యూనియన్ బాధ్యులు పాపయ్య, కరుణాకర్ రెడ్డి, యాకూబ్ అలీ, యాదగిరి, నవనీత్, నర్సింహా తదితరులు ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ ను కలిసిన వారిలో ఉన్నారు. ఈ.. సందర్భంగా టియుడబ్ల్యూజే ఐజేయు మహబూబాబాద్ జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ... గూడూరు మండలంలోని వర్కింగ్ జర్నలిస్ట్ లు ఇంటిస్థలాల కోసం, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నారని, తమ కోరిక నెరవేరుతుందని ప్రస్తుత ప్రభుత్వంపై, ఎమ్మెల్యే మురళీనాయక్ పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్నారు. అందుకు అనుగుణంగా ఇందిరమ్మఇండ్ల కోసం వారి..వారి గ్రామాలలో దరఖాస్తు చేసుకున్న జర్నలిస్ట్ లను ప్రత్యేకంగా గుర్తించి మొదటివిడతలోనే ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్ట్ లు అనేక మంది పేద, మధ్యతరగతి వర్గాల నుండి వచ్చిన వారే అధికంగా ఉన్నారని, మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ రాజీవ్ యువవికాసం పథకంలో దరఖాస్తు చేసుకున్న జర్నలిస్ట్ లకు ఆ..పథకాన్ని మంజూరు చేసి ఉపాధి అవకాశాలను కల్పించాలని సిహెచ్ శ్రీనివాస్ అభ్యర్థించారు. జర్నలిస్ట్ ల వినతి పై ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్ అత్యంతసానుకూలంగా స్పందించారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో అర్హులైన జర్నలిస్ట్ లందరికీ ఇండ్లు ఇవ్వడం ద్వారా వారికి శాశ్వత ప్రయోజనాన్ని చేకూర్చాలని తాను బలంగా భావిస్తున్నానని అన్నారు. రాజీవ్ యువవికాసం పథకంలోనూ జర్నలిస్ట్ లకు అవకాశం కల్పించే అంశాన్ని ఖచ్చితంగా పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. తన విజయంలో అనేక మంది జర్నలిస్టుల బాగస్వామ్యం కూడా ఉందని, జర్నలిస్ట్ కుటుంబాలు గుర్తుంచుకునేలా సహకరిస్తానని తెలిపారు. గూడూరు మండలకేంద్రంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం అంశాన్ని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ దృష్టికితేగాఇది కూడా సమంజసమైన డిమాండ్ గానే తాను భావిస్తున్నానని మండల పర్యటనకు వచ్చినప్పుడు జర్నలిస్ట్ లతో కలిసి పరిశీలన చేస్తానని మాట ఇచ్చారు. జర్నలిస్ట్ ల సమస్యలపై అంత్యంత సానుకూలంగా స్పందించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ కు టియుడబ్ల్యూజే(ఐజేయు) పక్షాన ధన్యవాదాలు తెలిపారు.

# నూతనంగా కిషన్ నాయక్ అగ్రిమాల్ ఎరువుల దుకాణం ఏర్పాటు



ఇనుగుర్తి, మే 09, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలో మసీదు ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన కిషన్ నాయక్ అగ్రిమాల్ అనే ఎరువుల,పురుగుమందుల మరియు విత్తనాల షాపును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురెళ్ళి సతీష్,మండల వ్యవసాయ అధికారి భూక్య మహేందర్ నాయక్ శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపు యజమాని జాటోత్ బిక్షపతి నాయక్ మాట్లాడుతూ మండలంలోని చుట్టుపక్కల గ్రామాల రైతులు దూరప్రాంతాలకు వెళ్ళనవసరం లేకుండా అన్ని రకాల కంపెనీలకు సంబంధించిన ఎరువుల, పురుగు మందుల మరియు విత్తనాల షాపును ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చిన్నాల కట్టయ్య, చీన్య తండా మాజీ సర్పంచ్ జాటోత్ అరుణ హరిచంద్ నాయక్ తో పాటు వివిధ కంపెనీల వ్యాపారస్థులు, రైతులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా హనుమాన్ శోభాయాత్ర



పాలకుర్తి మే 09 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలో పాటిమీది హనుమాన్ భక్తమండలి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున అంగరంగ వైభవంగా హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు స్థానిక గుడివాడ చౌరస్తాలో ఉన్న పంచగుళ్ళ నుంచి రాజీవ్ చౌరస్తా మీదుగా పాటి మీది ఆంజనేయస్వామి దేవాలయం వరకు హనుమాన్ శోభాయాత్ర అశేషంగా పాల్గొన్న హనుమాన్ భక్తుల భజనలతో నృత్యాలతో పాటు మీది ఆంజనేయస్వామి దేవాలయం వరకు కొనసాగింది. అనంతరం ఆలయ అర్చకులు గంగు రఘు శర్మ, దీపక్ శర్మ ల ఆధ్వర్యంలో స్వామి వారికి పంచామృతాభిషేకము, సింధూర లేపనంతో స్వామివారికి పూజా కార్యక్రమం నిర్వహించి అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో హనుమాన్ స్వాములు సంగ కృష్ణమూర్తి ఆకుల నాగరాజు, కోల నారాయణ, దాసరి మధు, చిలువేరు మల్లయ్య, లాకావత్ నరహరి, వీరమనేని వెంకటేశ్వర్ రావు, మాదంశెట్టి భాస్కర్, వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి దయాకర్ రావు



పెద్దవంగర, మే 9, (సూర్య న్యూస్)మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కీ.శే. దంతాలపల్లి శంకరయ్య ద్వితీయ కుమారుడు పరుశురామ్-వినీత ల వివాహ మహోత్సవం తిరుమలగిరి శుభమస్తు ఫంక్షన్ హాల్లో జరగగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, దంతాలపల్లి శ్రీనివాస్, ఐలయ్య, యాకయ్య, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.


## విద్యుఘాతంతో గేదె మృతి





మరిపెడ,మే 09,మేజర్ న్యూస్(సూర్య):విద్యుఘాతంతో గేదె మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని మాకుల తండా శివారులో శుక్రవారం చోటు చేసుకుంది.బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని మాకుల తండాకు చెందిన బానోత్ సూక్యా అనే రైతుకు చెందిన గేదె రోజు మాదిరిగానేతన వ్యవసాయ పొలం వద్ద గడ్డి తినేందుకు వదిలేశాడు.రాత్రి సమయంలో వీచిన ఈదురు గాలులకు విద్యుత్ తీగలు తెగిపడ్డాయి.మేతకు వెళ్లిన గేదె గడ్డి మేస్తున్న క్రమంలో తెగిపడి ఉన్న విద్యుత్ తీగలకు ప్రమాదవశాత్తు తగిలింది.దీంతో విద్యుత్ షాక్ తగిలి గేదె అక్కడికక్కడే మృతి చెందింది.మృతి చెందిన గేదె విలువ సుమారు రూ.70 వేలు ఉంటుందని బాధిత రైతు సూక్యా తెలిపారు.విద్యుత్ షాక్ తగిలి పంట పొలంలో గేదె మృతి చెందడం పట్ల బాధిత రైతు బానోత్ సూక్యా దంపతుల రోదనలు మిన్నంటాయి.గేదె మృతి చెందడంతో ఉపాధి కోల్పోయామని తమను ప్రభుత్వ ఆదుకోవాలని వేడుకున్నారు. పశువైద్యాధికారి డాక్టర్ మనోహర్ సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు.అదేవిధంగా ప్రభుత్వ పరంగా ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని తోటి రైతులు,తండా నాయకులు,తండావాసులు ప్రభుత్వాన్ని కోరారు.

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని ఆలయంలో అభిషేకాలు



### యుద్ధంలో పాకిస్థాన్ పై ఇండియా విజయం సాధించాలని శ్రీ సోమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

పాలకుర్తి మే 09 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా కమిషనర్ అదేశాలతో ఇండియా పాకిస్తాన్ ల మధ్య జరిగే యుద్ధంలో ఇండియా విజయం సాధించాలి సైనికులు అందరూ ఆరోగ్యంగా ఉండాలని జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహా స్వామీ దేవస్థానంలో శుక్రవారం స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆపరేషన్ సింధూర్ విజయం వంతం కావాలని అర్చకులు వేదమంత్రాలతో సంకల్పించారు.స్వామివారికి పంచామృత, సుగంధ ద్రవ్యామాలతో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు,పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి అర్చకులు , సిబ్బందితో కలిసి ప్రత్యేక అర్చనలు ,అభిషేకాలు పూజలు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ యావత్ భారతావని ప్రజలందరూ యుద్ధానికి సంఘీ భావంగా త్రివిధ దళాలలా సైనికుల%శీ%త ఆరోగ్యంగా ఉండి భారతవని సుభిక్షంగా ఉండాలని అన్నారు. దేశంలో ప్రజలంతా ఐక్యమత్యంతో సాంగీభావము తెలుపాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిడెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, కొత్త గజం నాగరాజు భక్తులు పాల్గొన్నారు.

# జీపీ కార్మికుల పని గంటలను తగ్గించాలి



కమలాపూర్ మే 09 మేజర్ న్యూస్ సూర్య :- తెలంగాణ రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతున్న కారణంగా పంచాయతీ కార్మికులకు మెమో నెం పిఆర్ %డ% ఆర్ డి/జిపిఈఎస్/247/2025-1 రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఎండల తీవ్రత తగ్గేవరకు కార్మికుల పనిగంటలను తగ్గించి ఒక్కపూట పనికి అనుమతిని ఇవ్వాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు చక్రపాణి మాట్లాడుతూ ఏప్రిల్ నెల నుండి ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో కార్మికుల ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించాలని ఎండల తీవ్రత కారణంగా కార్మికులకు ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. కార్మికులకు ఒక్కపూట పనికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపిందని ఉత్తర్వులు కూడా జారీ చేసిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను మండలంలో అమలు చేసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాట్ల భాస్కర్, మండల అధ్యక్షులు ఐలయ్య కార్మికులు శనిగరపు పురుషోత్తం, ఒస్కుల రమేష్ , మేకల అరుణ,ఒస్కుల అరుణ, పుల్ల శ్రీదేవి, సుశీల తదితరులు పాల్గొన్నారు

# యుద్ధంలో "భారత్" విజయం కోసం ప్రత్యేక పూజలు



భీమదేవరపల్లి, మే 09(మేజర్ న్యూస్ సూర్య):పాకిస్తాన్ పై జరుగుతున్న యుద్ధంలో భారతదేశం విజయం సాధించాలని యావత్ భారతదేశ ప్రజలు తమ ఇష్ట దైవాలను ప్రార్థిస్తూ పూజలు చేస్తున్నారు. భారత రక్షణ దళం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో భాగంగా ధైర్యంగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ ఆదేశానుసారం యుద్ధంలో భారత్ విజయం సాధించాలని, సైనికులు అందరూ ఆరోగ్యంగా ఉండి శత్రు దేశానికి తగిన గుణపాఠం చెప్పాలని కోరుతూ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసినట్లు ఆలయ ముఖ్య అర్చకులు రాంబాబు తెలిపారు. ముష్కరుల స్థావరాలు భీతిల్లేలా బాంబుల వర్షం కురిపించి యుద్ధాన్ని విజయవంతంగా ముగించాలని ముక్త కంఠంతో సంఘీభావం ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో ఆలయ ప్రధాన అర్చకులు రాజయ్య, అర్చకులు భద్రయ్య, వినయ్ శర్మ, శివకుమార్ తదితరులు ఉన్నారు.

### ప్రశంసా పత్రం అందుకున్న కవి పరమేశ్వర్

### కవి సమ్మేళనంలో ఘన సన్మానం

### గ్రామ ప్రజల హర్షాతిరేకాలు



పెద్దవంగర, మే 9, (సూర్య న్యూస్)"తెలుగు భాషకి పట్టాభిషేకం" పేరుతో హైదరాబాదులో జరిగిన తెలుగు భాషా చైతన్య సమితి 12వ వార్షికోత్సవం సందర్భంగా అంతర్జాతీయ కవి సమ్మేళనంలో వడ్డెకొత్తపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న బిర్రు పరమేశ్వర్ పాల్గొని కవితా గానం చేసినందుకుగాను ప్రశంసా పత్రంతో పాటు ఘన సన్మానం అందుకున్నారు. దీనితో పుట్టిన ఊరు నాంచారిమడూర్ గ్రామ ప్రజలు మరియు విధులు నిర్వహిస్తున్న వడ్డెకొత్తపల్లి గ్రామ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తపరిచారు. ఇలాంటి మరెన్నో సన్మానాలు అందుకోవాలని అభినందనలు తెలిపారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే,మాజీ ఎంపీ



మరిపెడ,మే 09,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండలం భూక్య తండా గ్రామ పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ భూక్య సేవియా నాయక్-మంగ కుమారుడు కపిల్-నవ్య నూతన దంపతులను డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్,మాజీ ఎంపీ మాలోతు కవిత ఆశీర్వదించారు.వారి వెంట హరిత,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, టిఆర్ఎస్ నాయకులు గుగులోతు వెంకన్న, గుగులోతు రాంబాబు,కాలు నాయక్,తాళ్లపల్లి శీను,హరి నాయక్,ఉల్లేపల్లి మాజీ ఎంపీటీసీ జ్యోతి రామ్మూర్తి, గ్రామ నాయకులు కిషన్ నాయక్,వీరన్న,మంగిలాల్, తదితరులు ఉన్నారు

## విద్యుత్ షాక్ తగిలి కాడెద్దు మృతి



పెద్దవంగర, మే 9, (సూర్య న్యూస్)మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన కన్నె శివ అనే రైతు యొక్క 40 వేల రూపాయలు విలువగల కాడెద్దు ఉదయం 9 గంటల సమయంలో మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు మోటార్ స్టార్టర్ వైరు తగిలి విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఈ సంఘటనను చూసిన రైతు లబోదిబోమంటూ విలపిస్తూ విద్యుత్ అధికారులు ఆదుకోవాలని అన్నారు.

# చాకలి ఎస్సీ సాధన సమితి మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ...



పాలకుర్తి మే 09 మేజర్ న్యూస్ (సూర్య) ఈనెల 28న హైదరాబాద్లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో చాకలి ఎస్సీ సాధన సమితి ఎనిమిదో వార్షికోత్సవ మహాసభ వాల్ పోస్టర్ ను శుక్రవారం వీరనారి చాకలి ఐలమ్మ వద్ద ఆ సమితి రాష్ట్ర అధ్యక్షురాలు చాకలి శ్రీలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చాకలి కులమును బీసీ జాబితా నుంచి ఎస్సీ జాబితాలోకి మార్చేందుకు అందరం కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో సుమారు 18 రాష్ట్రాల్లో. మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో బట్టలు ఉతికే కులం వాళ్లు ఎస్సీ లో ఉన్నారని గుర్తు చేశారు. ఆయా రాష్ట్రాల్లోని చాకలి వృత్తిపై ఆధారపడి జీవించే వారందరూ ప్రభుత్వ పథకాలను అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. దేశంలోని వేరు వేరు రాష్ట్రాల్లో కులవృత్తిపై జీవించేవారు ఒకే కులంలో ఉండాలి తప్ప రాష్ట్రానికి ఒక కులం పేరుతో ప్రభుత్వాలు చీల్చడం ఆర్థికంగా వెనుకబడి పోతున్నారని అన్నారు. హైదరాబాదులో జరిగే ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ అక్కినపల్లి పున్నయ్య. ప్రొఫెసర్ కంచ ఐలయ్య హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సమితి రాష్ట్ర కార్యదర్శి ముదిగొండ వెంకటప్పయ్య జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరి సీనియర్ పాత్రికేయులు చిట్యాల యాకయ్య, చిట్యాల నాగన్న మరియు తదితరులు ఉన్నారు.

## ప్రజల సహకారంతోనే సమాజానికి మరింత భద్రత





ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్





మహబూబాబాద్ మే 9 మేజర్ న్యూస్ (సూర్య)భారతదేశ వ్యాప్తంగాగా నెలకొన్న యుద్ధ వాతావరణ, సరిహద్దు జిల్లాలో మావోయిస్టుల అలజడుల నేపథ్యంలో జిల్లాలో నిఘా మరింతగా పెంచి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధులలో భద్రతా చర్యలు చేపట్టడం జరుగుతుంది.మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు జిల్లా లోని ప్రధాన రహదారులు, గ్రామీణ మార్గాల్లో ప్రత్యేక వాహన తనిఖీలు (వెహికల్ చెకింగ్) నిర్వహించడం జరిగింది.సాయంత్రం,రాత్రి వేళల్లో సడెన్ చెకింగ్స్ (సర్ప్రైజ్ చెకింగ్) నిర్వహించి అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను గుర్తించి విచారణ చేయడం జరుగుతుంది.బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ప్రత్యేక బలగాలతో నిఘా చర్యలను ముమ్మరం చేయడం జరిగింది.బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, వసతి గృహాలు, ప్రజలు ఎక్కువగా గుమికూడే ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచబడింది.గ్రామ స్థాయిలో పోలీస్ కమ్యూనిటీ ఇంటరాక్షన్ కార్యక్రమాలను నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంచడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ, జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు కొన్ని సూచనలు చేశారు.ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరించుట లేదా కార్యకలాపాలు కనిపించిన పక్షంలో వెంటనే 100 నెంబర్ కి లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వగలరు. మీ సహకారం వల్లే మేము సమాజనికి మరింత భద్రత కల్పించ గలము అని తెలిపారు.

## న్యాయశాఖ ఉద్యోగి హృదయ సంబంధిత వ్యాధి తో మృతి...



మహబూబాబాద్ మే 09 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ జిల్లా న్యాయశాఖ ఉద్యోగి కుడితి వెంకట్ రెడ్డి (సీనియర్ అసిస్టెంట్)గత పది రోజులుగా గుండె, మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతు గురువారం రాత్రి సుమారు 8:30 గంటల కు హైదరాబాద్ లో మరణించారు. వెంకట్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన మరణం పట్ల న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పోలేపల్లి శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి షేక్ ముబీన్ అహ్మద్,అసోసియేటె ప్రెసిడెంట్ అహ్మద్ ఖాన్,ఆర్గనైజింగ్ సెక్రటరీ పూస శ్రీనివాస్ లు వెంకట్ రెడ్డి స్వగ్రామము మరిపెడ కు వెళ్లి ఆయన భౌతికాయనికి పూలమాలవేసి, శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన లేని లోటు ఎంతో బాధాకరమని మృతుడు వెంకటరెడ్డి భార్య, కుమార్తె ప్రహర్షిని (13),కుమారుడు కార్తీక్ (10) లను పరామర్శించారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పిల్లలను చూసి తోటి ఉద్యోగస్తులు కంటతడి పెట్టారు.

## వాహన తనిఖీలు ముమ్మరంగా చేస్తున్న పోలీసులు.



బయ్యారం, మేజర్. న్యూస్. సూర్య,మే 9.బయ్యారం మండల కేంద్రంలో జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకెన్ ఆదేశానుసారం సీఐ రవి కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో, గంధంపల్లి,సత్యనారాయణపురంలో పోలీసులు వాహన తనిఖీలు ముమ్మరం చేశారు.కొందరు ద్విచక్రవాహనాలు, కార్లకు ఎలాంటి నెంబర్ట్ లేకుండా లేదా ఇతర వాహనాల నెంబరు ప్లేట్లను తగిలించుకుని తిరుగుతున్నారనీ వాహన నిబంధనలు అతిక్రమిస్తూ కేసులు,జరిమానాల నుంచి తప్పించుకుంటున్న ఘటనలు పెరిగిపోవడంతో బయ్యారం పోలీసులు సీరియస్ గా తీసుకున్నారు. కొందరు మైనర్లు, యువకులు నెంబరు ప్లేట్లు లేకుండా ద్విచక్రవాహనాలతో తిరుగుతూ త్రిబుల్ రైడింగ్, సెల్ఫోన్ రైడింగ్, ఓవర్ స్పీడ్ వంటి ఉల్లంఘనలకు పాల్పడుతున్నారు. మరో వైపు మద్యం సేవించి, అతివేగంతో రోడ్డు ప్రమాదాలు చేయటం వంటి తీవ్రమైన సంఘటనల్లో నిందితులు నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను ఉపయోగిస్తున్నారు. దీంతో ఆయా కేసుల్లో నేరస్థులను పట్టుకోవటం పోలీసులకు కష్టంగా మారింది. ఇటువంటి నేరాలకు పాల్పడుతున్న నిందితులకు చెక్ పెట్టేందుకు బయ్యారం పోలీసులు రంగంలోకి దిగారు. క్షుణ్ణంగా వాహనాలను తనిఖీ చేయటం ప్రారంభించారు. పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టగా నెంబర్లు లేని వాహనాలకు, హెల్మెట్ లేని వారికీ,త్రిబుల్ రైడింగ్ చేస్తున్నా వాహనదారులకు ఫైన్ వేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ వాహన తనిఖీలలో ఎస్ఐ తిరుపతి,పిఎస్ఐ మౌనిక, కానిస్టేబుల్స్ మోహన్,వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, పాషా,దినేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి భూమి పూజా శంకుస్థాపన



- రేణుక ఎల్లమ్మ దేవాలయం శంకుస్థాపన చేస్తున్న కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, బిజెపి పరకాల నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్

ఆత్మకూరు మే 09, మేజర్ న్యూస్ (సూర్య):రేణుక ఎల్లమ్మ అమ్మవారి అనుగ్రహం ఉంటేనే చేసే ప్రతి పనిలో రాణిస్తామని వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆవరణలో నూతనంగా నిర్మించేందుకు భూమి పూజను వేద పండితులు ఆరుట్ల కేశవమూర్తి గౌడ సంఘం కుల పెద్ద మనుషుల చేతుల మీదుగా నిర్వహించారు. శంకుస్థాపనను కుడా చైర్మన్ నిర్వహించారు. అనంతరం ఇనుగాల వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం ఉంటే విద్యార్థులు విద్యలోనూ ప్రజలందరూ అన్ని రంగాల్లోనూ రాణిస్తారు. అందరూ భక్తిశ్రద్ధలతో దేవాలయం నిర్మాణంలో భాగస్వాములు కావాలని అప్పుడే అమ్మవారి అనుగ్రహం లభిస్తుందన్నారు. దేవాలయం నిర్మాణానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి భరోసా ఇచ్చారు. ఆయనతోపాటు రాష్ట్ర ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత పర్వతగిరి రాజు, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరీటి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తనుగుల సందీప్, మాజీ సర్పంచ్ నాగెల్లి సామెల్, మాజీ సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ , మండల రైతు కిసాన్ సెల్ కన్వీనర్ రేవూరి జయపాల్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు బయ్య కుమారస్వామి, గౌడ సంఘం పెద్దమనుషులు పొగాకుల కొమురయ్య, గుర్రం ప్రభాకర్, పొగాకుల రమేష్, ఎరుకొండ పైడి, భయగాని రమేష్, భయగాని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

- భగవంతుని అనుగ్రహము లేకుంటే ఏదీ సాధ్యం కాదు





- పరకాల నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి డాక్టర్ పగడాలకాళీ ప్రసాద్ శుక్రవారం రేణుక ఎల్లమ్మ దేవాలయం నిర్మాణం కార్యక్రమంలో విశేష పూజలను నిర్వహించిన అనంతరం డాక్టర్ కాళీ ప్రసాద్ మాట్లాడుతూ భగవంతుని అనుగ్రహం తోనే చేపట్టిన ప్రతి పనిలో రాణిస్తామన్నారు. ప్రజలందరూ నిత్యజీవితంలో దైవారాధన చేయాలని అప్పుడే ప్రజలందరూ సుఖశాంతులతో ఉంటారన్నారు. రేణుక ఎల్లమ్మ దేవాలయం నిర్మాణంలో నా వంతు సహాయ సహకారాలను అందిస్తానని భరోసా ఇచ్చారు. ఆయనతోపాటు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ గట్టు వేణు గౌడ్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి, మాజీ బిజెపి మండల అధ్యక్షులు ఇర్సట్ల సదానందం, బలవంతుల రాజు, బిజెపి జిల్లా నాయకులు పిస్తాల సాంబయ్య, మహిళా మండల నాయకురాలు వేములపల్లి శ్రీలత, టిఆర్ఎస్ పొగాకుల సంతోష్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పొగాకుల రాజు గౌడ్, గౌడ సంఘం పెద్దమనుషులు తదితరులు పాల్గొన్నారు

## పాకిస్తాన్ తో యుద్ధ నేపథ్యంలో అన్ని వర్గాల ప్రజలు సంయమనం పాటించండి.



### -సీఐ రవి కుమార్

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య, మే 9.బయ్యారం మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో గార్ల-బయ్యారం సీఐ రవి కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని మత పెద్దలతో ఏర్పాటు చెసిన సమావేశంలో మాట్లాడుతూ ఇండియా-పాకిస్థాన్ యుద్ధ వాతావరణం నేపథ్యంలో బయ్యారం మండలంలోని వివిధ మత పెద్దలతో ప్రస్తుత పరిస్థితులను వివరిస్తూ,సోషల్ మీడియాలో కాని బహిరంగంగా కాని విద్వేషాలు రెచ్చగొట్టే మాటలు కాని పోస్టింగులు కాని చేయకూడదు అని సూచించారు.ఈ క్లిష్ట పరిస్థితులలో ఒక్కటిగా ఉండి మన దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలని ఆది ప్రతీ ఒక్కరి బాధ్యతని గుర్తుచేశారు. నిరంతర నిఘా కొనసాగుతున్న వేళ సమన్వయంతో ఉండాలని కోరారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలు పాటిస్తూ మెలగాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బయ్యారం ఎస్ఐ తిరుపతి,పిఎస్ఐ మౌనిక తదితరులు పాల్గొన్నారు.,బయ్యారం మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో గార్ల-బయ్యారం సీఐ రవి కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని మత పెద్దలతో ఏర్పాటు చెసిన సమావేశంలో మాట్లాడుతూ ఇండియా-పాకిస్థాన్ యుద్ధ వాతావరణం నేపథ్యంలో బయ్యారం మండలంలోని వివిధ మత పెద్దలతో ప్రస్తుత పరిస్థితులను వివరిస్తూ,సోషల్ మీడియాలో కాని బహిరంగంగా కాని విద్వేషాలు రెచ్చగొట్టే మాటలు కాని పోస్టింగులు కాని చేయకూడదు అని సూచించారు.ఈ క్లిష్ట పరిస్థితులలో ఒక్కటిగా ఉండి మన దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలని ఆది ప్రతీ ఒక్కరి బాధ్యతని గుర్తుచేశారు. నిరంతర నిఘా కొనసాగుతున్న వేళ సమన్వయంతో ఉండాలని కోరారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలు పాటిస్తూ మెలగాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బయ్యారం ఎస్ఐ తిరుపతి,పిఎస్ఐ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ (ఎన్. ఐ. టి. డబ్ల్యూ) బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ (బి.ఓ.జి) చైర్‌పర్సన్‌గా పద్మశ్రీ డా. బి.వి.ఆర్. మోహన్ రెడ్డి



కాజిపేట మే 09 మేజర్ న్యూస్ (సూర్య) భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఉత్తర్వుల ప్రకారం, డా. మోహన్ రెడ్డిని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ (ఎన్. ఐ. టి. డబ్ల్యూ) బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ (బి.ఓ.జి) చైర్‌పర్సన్‌గా నియమించింది. ఆరు నెలల కాలానికి లేదా కొత్త చైర్‌పర్సన్ నియామకం వరకు లేదా తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు ఈ పదవిలో వీరు కొనసాగుతారు. సయెంట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు మరియు ప్రముఖ పరిశ్రమదారు అయిన డా. బి.వి.ఆర్. మోహన్ రెడ్డి, అనేక దశాబ్దాల నాయకత్వ అనుభవం, లోతైన పరిశ్రమ జ్ఞానం మరియు భారతదేశంలో సాంకేతిక విద్యా పురోగతికి బలమైన కట్టుబాటుతో ఈ బాధ్యతను స్వీకరించారు. ప్రస్తుతం వారు ఐఐటీ హైదరాబాద్ మరియు ఐఐటీ రూర్కీ బోర్డ్‌లకు కూడా చైర్‌పర్సన్‌గా సేవలందిస్తున్నారు.

భారత ఇంజనీరింగ్ మరియు ఐటీ సేవల రంగంలో ప్రముఖంగా నిలిచిన డా. రెడ్డి, గతంలో నాస్కామ్ ఛైర్మన్‌గా పని చేసి, భారత టెక్నాలజీ మరియు సేవా రంగాలను ప్రపంచ వేదికపై ముందుకు తీసుకెళ్లే విధానాల రూపకల్పనలో కీలకపాత్ర పోషించారు. దేశానికి వ్యాపారం మరియు పరిశ్రమలలో చేసిన అత్యుత్తమ సేవలకు గాను ఆయనకు భారత ప్రభుత్వం నుండి పద్మశ్రీ పురస్కారం లభించింది.

ఈ సందర్భంగా నిట్ వరంగల్ డైరెక్టర్ మరియు సంస్థలో చైర్‌పర్సన్ ఇన్‌చార్జ్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి ఆనందం వ్యక్తం చేస్తూ డా. బి.వి.ఆర్. మోహన్ రెడ్డి నిట్ వరంగల్‌కు మార్గనిర్దేశం చేయడం మాకు గొప్ప గౌరవం. ఆయన నాయకత్వం సంస్థ యొక్క విద్యా లోతును, పరిశోధనా సామర్థ్యాన్ని మరియు పరిశ్రమ సహకారాన్ని మరింత బలోపేతం చేస్తుందని నమ్ముతున్నాము. ప్రపంచ స్థాయి సాంకేతిక విద్యా మరియు పరిశోధనలో కేంద్రంగా మారే దిశగా ఆయన మార్గదర్శనం అమూల్యంగా ఉంటుంది అని అన్నారు.

## వివిధ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి




మహబూబాబాద్ మే 9 మేజర్ న్యూస్ (సూర్య) మహబూబాబాద్ డిపో లో శుక్రవారం నిర్వహించిన డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం డిఎం కార్యాలయంలో మధ్యాహ్నం 3:00 గంటల నుండి 4:00 గంటల వరకు డిపో మేనేజర్ ఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి ప్రజలు, ప్రయాణికులు సుమారు 15 మంది ఫోన్ కాల్ ద్వారా పాల్గొన్నారు. అందులో మహబూబాబాద్ ు మరిపెడ మీదుగా హైదరాబాదుకు, మహబూబాబాద్ నుండి వన్తడపలకు, వివిధ గ్రామాలకు బస్సు సౌకర్యాలు కల్పించాలని ప్రజలు కోరారు. దానికి గాను డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కరిస్తామని తెలియజేసినారు.

# బొల్లోనిపల్లి పొదుపు సంఘం సిల్వర్ జూబ్లీ వేడుకలు




భీమదేవరపల్లి, మే 09(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని బొల్లోనిపల్లి శ్రీ రాజరాజేశ్వర పురుషుల పొదుపు సంఘం రజతోత్సవ మహాసభ వేడుకలను సంఘ అధ్యక్షుడు భూక్య చంద్రు నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సంఘం అకౌంటెంట్ ఎం.డి అంకుస్ వార్షిక నివేదికను సభ్యులకు చదివి వినిపించారు. సహ వికాస సౌజన్యంతో, ముల్కనూర్ సమితి సహకారంతో 2000 సంవత్సరంలో ప్రారంభమై నేడు కోటి 44 లక్షల ఆస్తులతో, 25 సంవత్సరాల ఉత్సవాన్ని జరుపుకోవడం సభ్యుల సహకారంతోనే జరుగుతుందని అధ్యక్షుడు భూక్య చంద్రు నాయక్ అన్నారు. సంఘం రజతోత్సవ సభకు ముఖ్య అతిథులుగా హాజరైన సహవికాస ప్రతినిధి ఈశ్వర్, ముల్కనూర్ 2 అధ్యక్షులు గాజుల సతీష్, సమితి ఘనకులు గజ్జల రవీందర్ లు మాట్లాడుతూ.. సంఘం ఎదిగిన తీరును గుర్తు చేస్తూ, పాటించవలసిన నియమ నిబంధలు, కాలానుగుణంగా సంఘంలో తీసుకురావాల్సిన మార్పులను గురించి వివరించారు.

సంఘ స్థాపనలో వ్యవస్థాపక అధ్యక్షులు జక్కరాజు గోవిందరావు, అప్పటి ముల్కనూరు సమితి అధ్యక్షులు రాజిరెడ్డి కృషి మరువలేనిదన్నారు. అనంతరం సంఘం నూతన అధ్యక్షులుగా పిట్టల ఐలయ్య, ఉపాధ్యక్షులుగా పొన్నం సమ్మయ్యను ఎన్నుకున్నట్లు పాలకవర్గం సభ్యులు తెలిపారు.

## నిరుద్యోగులు స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి



టీ టాక్ సెంటర్ ను ప్రారంభించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్

దేవరుప్పుల మే 09 మేజర్ న్యూస్ (సూర్య):నిరుద్యోగులు సమయం వృధా చేసుకోకుండా స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తూ పలువురికి ఆదర్శంగా నిలవాలని పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ అన్నారు. శుక్రవారం దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఈదునూరి శ్రీనివాస్ రెడ్డి మండల కేంద్రంలోని జనగామ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన టీ టాక్ సెంటర్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుచి సుబ్రత తో కూడిన రుచికరమైన టీ అందజేసి వినియోగదారులను ఆకట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిళ్ళ యాదవరెడ్డి తోటకూరి రమేశ్ మహ్మద్ షబ్బీర్ గుండు సుధాకర్ మర్రిపెల్లి వెంకటేశ్వర్లు పత్తేపురపు శేఖర్ మొలుగూరి రవి కల్లూరి శేఖర్ కలకుంట్ల సతీష్ రంగు శ్రీను సోమిరెడ్డి రాజేందర్ శ్రీకాంత్ అజయ్ గౌతమ్ వీరబ్రహ్మం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులు, కాంట్రాక్టర్లు తక్షణమే స్పందించాలి.



### -బేగావత్ తండా దగ్గర బ్రిడ్జి నిర్మించాలి.

కురవి,మే 9 మేజర్ న్యూస్ (సూర్య ):గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులు, కాంట్రాక్టర్లు తక్షణమే స్పందించి, బేగావత్ తండా దగ్గర బ్రిడ్జి నిర్మించాలని మాలోత్ కిషన్ డిమాండ్ చేశారు.శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు..మోద్గులగూడెం శివారు బేగావత్ తండా దగ్గర గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులు కాంట్రాక్టర్లు తక్షణమే స్పందించి బిడ్జి నిర్మించాలని, బిడ్జి లేకపోతే తండాకు రహదారి లేకుండా పోతుందని, గతంలో తండాకు బీటి రోడ్డు సౌకర్యం ఉన్నదని, హైవే రోడ్డు వలన రహదారి సౌకర్యం లేకుండా పోతుంది. రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, గతంలో ఉన్న బీటీరోడ్డు దగ్గరనే బ్రిడ్జి నిర్మించాలని బ్రిడ్జి నిర్మించకపోతే భవిష్యత్తులో గిరిజన సంఘం ఆధ్వర్యంలో తండ ప్రజలతో ఆందోళనకు సిద్ధమవుతామని వారన్నారు, ఆందోళన కార్యక్రమంలో ఎటువంటి సంఘటనలు జరిగిన పూర్తి బాధ్యత, హైవే అధికారులు, ప్రభుత్వాలు బాధ్యత వహించాలని కిషన్ నాయక్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం కురవి మండల అధ్యక్షులు బానోత్ దేవా నాయక్, తండా నాయకులు భగవత్ బాలాజీ నాయక్, నాగరాజు, గోపాల్, భూక్యా రాజ్ కుమార్, కళావతి, అరుణ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ పట్టణంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటిస్థలాలు ఇవ్వాలి



## -ఎమ్మెల్యే మురళీనాయక్ కు టియుడబ్ల్యూజే(ఐజేయు) వినతి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,,మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటిస్థలాలు అందజేయాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ ను కోరారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, సీనియర్ జర్నలిస్ట్ ప్రసాద్ లతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ.. సందర్భంగా సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న 58మంది జర్నలిస్ట్ లకు ఇంటి స్థలాలు ఇవ్వడం జరిగిందని, వారందరికీ ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని కోరారు. ఇంకా సుమారుగా ఎనభైమంది వరకు వర్కింగ్ జర్నలిస్టులు ప్రస్తుతం మహబూబాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నారని, వారందరికీ ఇంటిస్థలాలు ఇప్పించాలని, ప్రజాప్రభుత్వంలో పాత్రికేయులందరికీ న్యాయం చేయాలని కోరారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో జర్నలిస్ట్ లు కూడా వారి, వారి నివాస గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకోసం దరఖాస్తులు చేసుకున్నారని, ఆయా గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలకు సూచన చేసి అర్హులైన జర్నలిస్ట్ లందరికీ మొదటి జాబితాలోనే ఇండ్లు వచ్చే విధంగా సహకరించాలని సిహెచ్ శ్రీనివాస్ అభ్యర్థించారు.టియుడబ్ల్యూజే(ఐజేయు) విజ్ఞప్తి పై ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ సానుకూలంగా స్పందించారు.మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ళు కోసం దరఖాస్తు చేసుకుని, అర్హత కలిగి ఉంటే ఖచ్చితంగా ప్రదమప్రాదాన్యత జర్నలిస్ట్ లకు ఇస్తానని మాట ఇచ్చారు. మహబూబాబాద్ పట్టణంలో జర్నలిస్ట్ ల ఇంటిస్థలాల అంశాన్ని కూడా ప్రత్యేక దృష్టితో పరిశీలిస్తానని, జాబితాపై చర్చించి, జిల్లా అధికారులతో మాట్లాడి ఖచ్చితంగా న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# ఇల్లు కోల్పోయిన కుటుంబాలకు ఆర్థికసహాయం అందించిన డాక్టర్ వివేక్



## 10 కుటుంబాలకు దాదాపు లక్ష రూపాయల వరకు చెక్కు రూపంలో అందించిన డాక్టర్ వివేక్ గారు

డోర్నకల్ :మే9 మేజర్ న్యూస్ (సూర్య)గత వారం రోజుల క్రితం కురిసిన అకాల వర్షంతో పాటు గాలివాన బీభత్సానికి డోర్నకల్ మండలం గొల్లచర్ల పరిధి గ్రామంలోని హున్యాతండా, గోదా తండా,రాముతండా, బలపాల గ్రామాలను సందర్శించి దాదాపు 10 కుటుంబాలకు ఆస్తి నష్టం జరగగా వారికి ఆర్థిక సహాయం దాదాపు లక్ష రూపాయలు వరకు చెక్కులను అందించారు.శుక్రవారం ప్రధాన బాధితుడు డిఎస్ఎఫ్ఐ నాయకుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రతి తండను సందర్శించి వారితో డాక్టర్ వివేక్ మాట్లాడి బాధలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ మాట్లాడుతూ అకాల వర్షం వలన దాదాపు10 కుటుంబాలు నివసిస్తున్న ఇళ్ల పై కప్పు ఊడిపోయి,ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం కానీ ప్రభుత్వ అధికారులు ఎలాంటి సహాయక చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరం అని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు...పేరుకు అధికారులు సర్వేలు చేసి ఇప్పటి వరకు వారికి సహాయం అందించకపోవడంప్రజల పట్ల అధికారులు నిర్లక్ష్యనికి నిదర్శనం అన్నారు.తక్షణమే ఇల్లు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు...తక్షణ సహాయంగా ప్రతి కుటుంబానికి 10 వేల రూపాయల చొప్పున లక్ష రూపాయల చెక్కులను అందించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ డివై గిరి, డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు శాంతి కుమార్,సాయి కుమార్, సూర్య ప్రకాష్,విష్ణు,శివ వర్మ,నరేష్,తరుణ్,వినయ్,పవన్,సునీల్ పాల్గొన్నారు.

# నూతన దంపతులకు పట్టు వస్త్రాలు అందజేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



దేవరుప్పుల 09 మేజర్ న్యూస్ (సూర్య)దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కారుపోతుల అంజయ్య గౌడ్ కూతురు వివాహం శుక్రవారం మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్స్ లో నిర్వహించిగా ఆ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు అందజేసి ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో వారి వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ నాయకులు కారుపోతుల భిక్షపతి తోటకూరి కిష్టయ్య జోగు సోమనర్సయ్య తీగల సత్తయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు లొడంగి వెంకటేశ్వర్లు గౌడిశాల మల్లేశ్ కారు పోతుల యాదగిరి పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు

## ముల్కనూర్ బస్టాండ్ లో చలివేంద్రం ఏర్పాటు



భీమదేవరపల్లి, మే 09(మేజర్ న్యూస్ సూర్య):ముల్కనూర్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు ఉచిత త్రాగునీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం టీఎస్ ఆర్టీసీ హనుమకొండ డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ ఆదేశాల మేరకు ఆర్టీసీ సిబ్బంది చలివేంద్రాన్ని ప్రారంభించారు. బస్టాండ్ కు అనేక ప్రాంతాల నుంచి ప్రయాణికులు వచ్చిపోతూ ఉంటారని, వేసవిలో తాగునీటి కోసం ఇబ్బందులు లేకుండా బస్టాండ్ ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ చలివేంద్రాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఇందులో ట్రాఫిక్ సూపర్వైజర్ గౌస్ మోహీనుద్దీన్, బస్ స్టేషన్ మేనేజర్ సీ. ఆర్ మల్లు, బానోతు రాజలింగం, డ్రైవర్ ఏ. ఎస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆ భూమిని నేను ఎవరికి అమ్మలేదు
## భూ బాధిత రైతు కారుపోతుల కృష్ణయ్య



దంతాలపల్లి మే 09(సూర్య న్యూస్ )మండలం కుమ్మరికుంట్ల రెవెన్యూ గ్రామంలో 370,371/1 సర్వే నెంబర్లో 0- 28 గుంటల భూమికి పట్టాదారు జెన్నారెడ్డి జితేందర్ రెడ్డి వద్ద 2000 సంవత్సరంలో కొనుగోలు చేసి, అట్టి భూమిని నా కొడుకు రాములుకు గిఫ్ట్ డిడ్ కింద సాదా బైనామా ద్వారా 2006 సంవత్సరంలో పట్టాదారు పాస్ బుక్కులు ఇప్పించాను. నేను కొనుగోలు చేసిన సంవత్సరంలోనే మా తమ్ముని భార్యకు అమ్మినట్టుగా మా గ్రామానికి చెందిన కొంత మంది దొంగ కాగితాలు సృష్టించి 2009 సంవత్సరంలో పంచాయతీని తెరపైకి తెచ్చారు.అట్టి భూమిని నేను ఎవరికి అమ్మలేదు.కావాలని మా కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్న ఓ కానిస్టేబులు,దొంగ కాగితాలు రాసిన వారి గురించి సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలి వేడుకుంటున్నాను.

## తల్లిదండ్రులు లేనివాన్ని...
## భూ భారతిలో న్యాయం చేయండి
## భూ బాధిత రైతు కారుపోతుల నర్సయ్య





దంతాలపల్లి మే09 (సూర్య న్యూస్) కుమ్మరికంట్ల రెవెన్యూ గ్రామంలో డివిజనల్ రెవెన్యూ అధికారి గణేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి ఉన్న నిరుపేదలకు ఏ అన్యాయం జరిగినా భూవారిత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని ఆయన తెలియజేశారు ఈ సందర్భంగా భూ బాధితుల సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు ఈ సందర్భంగా అదే గ్రామానికి చెందిన కారు పోతుల నరసయ్య తన భూమి విషయంలో తెలియజేసిన విషయాలను పరిశీలించారు ఆ వివరాల్లోకి వెళితే మా తండ్రి కారుపోతుల పుల్లయ్య సర్వే నెంబర్ 370,371/1 నందు 0- 28 గుంటల భూమిని 2000 సంవత్సరంలో జితేందర్ రెడ్డి వద్ద కొన్నాడు.అట్టి భూమిని మా అమ్మ నాన్న ఉన్నన్ని రోజులు అందులో ఉన్న తాటి చెట్లను ఎక్కుతూ జీవించారు.మా నాన్న ఉండగానే వేరే వాళ్ళకు అమ్మినట్లు దొంగ కాగితాలు రాసి ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తున్న క్రమంలో మా మా అమ్మ నాన్న పోరాడి చనిపోయారు.నా భూమిని నాకు భూ భారతిలో ఇప్పించి న్యాయం చేయాలని,ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి మా భూ సమస్యలను తీర్చి ఆదుకోవాలని,అధికారులు సమగ్రంగా విచారణ చేసి న్యాయం చేయాలని వేడుకుంటున్నాను.

## దేశ రక్షణలో సైనికులది వెలకట్టలేని పాత్ర
## అంబేద్కర్ సంఘం మండల
## కన్వీనర్ ఎల్లూరి ప్రేమ్ రాజ్



భీమదేవరపల్లి, మే 09(మేజర్ న్యూస్ సూర్య):ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాద నిర్మూలనే లక్ష్యంగా భారత సాయుధ దళాలు జరుపుతున్న యుద్ధాన్ని చూస్తుంటే చాలా గర్వంగా ఉందని అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ ఎల్లూరి ప్రేమ్ రాజ్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడితో అమాయక దేశ ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, ఆ బాధతో దేశం మొత్తం కన్నీరు పెట్టుకుందని అన్నారు. ఆ దాడికి ప్రతీకారంగా దేశ సాయుధ దళాలు ఉగ్రవాదుల స్థావరాల నిర్మూలనకు ఆపరేషన్ సింధూర్ పేరుతో దాడులకు పాల్పడటం చూసి దేశ ప్రజలు సంతోషిస్తున్నారని అన్నారు. భారత్, పాక్ దేశాల మధ్య శుక్రవారం జరిగిన భీకర యుద్ధంలో తెలుగు జవాన్ మురళి నాయక్ వీరమరణం పొందడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశ రక్షణలో సైనికుల పాత్ర వెలకట్టలేనిదని, సాయుధ దళాల పోరాట పటిమ దేశ ప్రజలకు గర్వకారణమని అభిప్రాయపడ్డారు. భారత సైన్యం చేతిలో ఉగ్రవాదం పూర్తిస్థాయిలో అంతం కావాలని ఆకాంక్షించారు.

# సీనియర్ జర్నలిస్ట్ జిన్నా లచ్చన్న త్వరగా కోలుకోవాలి



### - ఫెర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు
### - కాలం శ్రీనివాసరెడ్డి

మరిపెడ,మే 09,మేజర్ న్యూస్(సూర్య):గత నెల తొమ్మిదో తేదీన రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ జర్నలిస్టు నవతెలంగాణ రిపోర్టర్ జిన్న లచ్చయ్య త్వరగా కోలుకోవాలని ఫెర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్ అసోసియేషన్ తొర్రూరు డివిజన్ అధ్యక్షులు కాలం శ్రీనివాస్ రెడ్డి,మరిపెడ మండల కోశాధికారి జె. సురేందర్ ఆకాంక్షించారు. శుక్రవారం మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో లచ్చయ్యను ఇంటి వద్ద వారు పరామర్శించారు.విధి నిర్వహణతో పాటు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయవద్దని జాగ్రత్తగా ఉండాలని సూచించారు.రోజువారిగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు చూస్తే భయమేస్తుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చి రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా వాహనదారులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు.

# మురళి నాయక్ మృతికి ఘనంగా నివాళి



పాలకుర్తి మే 09 మేజర్ న్యూస్ (సూర్య)దేశ రక్షణ లో భాగంగా పాకిస్తాన్ తో పోరాడే క్రమంలో తెలుగు బిడ్డ ఆంధ్రప్రదేశ్ సత్యసాయి జిల్లాకు చెందిన మురళి నాయక్ ప్రాణాలు కోల్పోవడం విషాదకరమని బంజారా హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బానోతు మహేందర్ నాయక్ అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలో జమ్మూకాశ్మీర్ లో జరుగుతున్న ఇండియా మరియు పాకిస్తాన్ యుద్ధం లో వీర మరణం పొందిన మురళి నాయక్ కు ఘనంగా నివాళులర్పించారు

. పాలకుర్తి రాజీవ్ చౌరస్తా నుండి గుడివాడ చౌరస్తా వరకు కోవత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వ్యాపార నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు పరిరక్షణలో ప్రతి ఒక్కరు సహకరించాలి.



## కురవి ఎస్సై గండ్రాతి సతీష్

కురవి,మే 9 మేజర్ న్యూస్ (సూర్య ):శాంతి భద్రతలకు పరిరక్షణలో ప్రతి ఒక్కరు సహకరించాలని కురవి ఎస్సై గండ్రాతి సతీష్ పేర్కొన్నారు. శుక్రవారం కురవి ప్రధాన రహదారి వద్ద విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించారు .ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు.మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ ఆదేశాల మేరకు యుద్ధవాతావరణం, సరిహద్దు జిల్లాలో ఎన్ కౌంటర్ వంటి ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలందరి సహకారం కావాలని, అనుమానిత వ్యక్తులు, పరిస్థితులు, కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేయడం, లేదంటే స్థానిక పోలీస్ స్టేషన్ కు తక్షణ సమాచారం ఇవ్వడం ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ తమ బాధ్యత భావించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై సదయ్య,సిబ్బంది వెంకటయ్య,స్రవంతి తదితరులు ఉన్నారు.